- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

శనివారం
7-11-2026

సంపుటి : 01 సంచిక : 225 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 225 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

## చొరబాటుదారుల కోసమే రాహుల్ యాత్రలు

- అక్రమ వసదారుల్ని దేశం నుంచి తప్పించాల్సిందే!
- ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో 65కి పైగా స్థానాలు గెలవాలి
- డెహ్రాడూన్ బహిరంగ సభలో అమిత్ షా పిలుపు
- ఉత్తరాఖండ్ రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొన్న హోంమంత్రి
- రూ.1,475 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన

రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు బచావో యాత్ర చొరబాటుదారులను కాపాడేందుకేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. అక్రమ వలసదారులను ఓటర్ల జాబితాల నుంచి, దేశం నుంచి తొలగించాల్సిందేనని స్పష్టం చేశారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా డెహ్రాడూన్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు గాను 65కి పైగా సీట్లు గెలవాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి రావడమే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా రూ.1,475 కోట్ల విలువైన 63 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు.








నేడు న్యూజిలాండ్‌తో

## రెండో వన్డే

- కోహ్లీ, రోహిత్‌పై భారీ అంచనాలు
- సిరాజ్‌కు చోటు దక్కే అవకాశం
- తొలి గెలుపు కోసం కివీస్ ఆరాటం
- మ్యాచ్‌కు పొంచివున్న వర్షం ముప్పు
- ఉ. 7:30 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

## కొడంగల్‌పై నిధుల వర్షం!

నేటి నుంచి ముఖ్యమంత్రి మూడు రోజుల పర్యటన



- హకీంపేటలో మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభం
- రూ.9,100 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కొడంగల్‌కు గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు
- రూ.5,060 కోట్లతో రహదారి నిర్మాణానికి శ్రీకారం
- రూ.2,100 కోట్లతో ఎత్తిపోతల పథకం రెండో దశ పనులు
- హకీంపేటలో ఆయిల్‌పామ్ రిఫైనరీ నిర్మాణానికి భూమిపూజ
- పలు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 6, (మహాప్రభ)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూడు రోజుల కొడంగల్ పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. దుద్యాల మండలం హకీంపేటలో నిర్వహించనున్న మెగా రైతుమేళా, పారిశ్రామిక ప్రదర్శనలో పాల్గొనేందుకు ఆయన శనివారం కొడంగల్‌కు చేరుకోనున్నారు. మూడు రోజుల పాటు అక్కడే బస చేయనున్న ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా సుమారు రూ.9,100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఇప్పటికే కొడంగల్ నియోజకవర్గంలో సుమారు రూ.20 వేల కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి పర్యటన, మెగా రైతుమేళాను పురస్కరించుకొని వ్యవసాయ -మిగతా 3 లో



హైదరాబాద్‌లో అడుగంటుతున్న

## భూగర్భ జలాలు!

- నగరం, శివారు ప్రాంతాల్లో ప్రమాదకరంగా పడిపోతున్న నీటి మట్టాలు
- వర్షాభావంతో తీవ్రమవుతున్న తాగునీటి సమస్య
- రికార్డు స్థాయిలో 153.7 శాతం పెరిగిన ట్యాంకర్ల డిమాండ్
- గతేడాది అక్టోబర్‌తో పోలిస్తే 7.17 మీటర్ల మేర తగ్గిన జలమట్టం
- కూకట్‌పల్లిలో అత్యధికంగా 22.88 మీటర్ల లోతుకు చేరిన నీరు
- హైదరాబాద్‌లో సాధారణం కంటే 34 శాతం తక్కువ వర్షపాతం
- నీటి పాడుపునకు 'పానీ' యాప్‌ను ప్రవేశపెట్టిన జలమండలి

హైదరాబాద్:నవంబర్ 6, (మహాప్రభ)

భాగ్యనగరానికి నీటి గండం పొంచి ఉంది. హైదరాబాద్, పరిసర మున్సిపల్ ప్రాంతాల్లో భూగర్భ జల మట్టాలు ప్రమాదకర స్థాయిలో పడిపోతున్నాయి. వర్షాభావ పరిస్థితులు, బోరుబావులపై ఆధారపడటం పెరగడంతో రానున్న నెలల్లో తాగునీటి లభ్యతపై ఆందోళన వ్యక్తమవుతోంది. తెలంగాణ భూగర్భ జల శాఖ తాజా గణాంకాల ప్రకారం.. 2026 సెప్టెంబర్, అక్టోబర్ మధ్య ఒక్క నెలలోనే నగరంలో సగటు భూగర్భ జల మట్టం 1.01 మీటరు మేర పడిపోయింది. భూగర్భ జల శాఖ అక్టోబర్ నివేదిక ప్రకారం.. గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ల -మిగతా 3 లో




## నేటి నుంచి సీజేపీ రెండో దశ నిరసనలు

- తాత్కాలిక విరామం తర్వాత మళ్లీ ఆందోళనలకు శ్రీకారం
- కొచ్చిలో నిరసన కార్యక్రమానికి పార్టీ పిలుపు
- రాజేంద్ర మైదానంలో సాయంత్రం 4 గంటలకు సభ
- పాల్గొనాలని మద్దతుదారులకు అభిజిత్ దీప్నే విజ్ఞప్తి
- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రద్దు ప్రధాన డిమాండ్
- ఎన్నికల సంఘం తీరుపై గతంలోనూ సీజేపీ ఆందోళనలు
- ఢిల్లీ నిరసనల్లో పార్టీ నేతల అరెస్టులు
- దసరా సందర్భంగా తాత్కాలికంగా నిలిపిన ఉద్యమం మళ్లీ ప్రారంభం

## దిల్లీలో గాలి పీల్చడమంటే.. 30 సిగరెట్లు తాగినట్లే!




- వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన
- దిల్లీ--ఎన్సీఆర్‌లో ప్రమాదకర స్థాయికి చేరిన కాలుష్యం
- వాహనాల రద్దీ, పంట వ్యర్థాల దహనమే ప్రధాన కారణాలు
- ప్రజా రవాణా సదుపాయాల కొరతపై ధర్మాసనం వ్యాఖ్యలు
- నవంబర్ 5న కాలుష్యంలో పంట వ్యర్థాల దహనం వాటా 14 శాతం
- రైతులకు ముందుగానే వ్యర్థాల కొనుగోలు ధర ప్రకటించాలని సూచన



## రైతుల కన్నీళ్లు ప్రభుత్వానికి కనిపించడం లేదా?


- సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు
- సంగారెడ్డి జిల్లాలో ఎండిన వరి పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ నేత
- మూసీ, ఫ్యూచర్ సిటీకి నిధులున్నాయి.. రైతులకు లేవా? అని ప్రశ్న
- ఇది ప్రకృతి కరువు కాదు.. రేవంత్ తెచ్చిన కరువంటూ వ్యాఖ్య
- దేవాదుల మోటార్ల నిర్వహణపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- సింగూరు ప్రాజెక్టులో తాగునీటి సమస్యకు ప్రభుత్వమే కారణమని విమర్శ
- రేవంత్ పాలనకు సున్నా మార్కులు వేస్తామన్న హరీశ్‌రావు

సంగారెడ్డి నవంబర్ 6, (మహాప్రభ)

రాష్ట్రంలో ఎండిపోతున్న పంటలు, రైతుల సమస్యలపై బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దేవునిగుట్ట తండాలో ఎండిపోయిన వరి పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. -మిగతా 3 లో

## మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట

ఓల్డ్ సిటీ అభివృద్ధికి భారీగా నిధులు..



- విద్య, సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
- హజ్‌హౌస్ పక్కన భవన నిర్మాణానికి రూ.25 కోట్లు
- విదేశీ విద్యా పథకంలో ఈజిప్ట్, సౌదీ అరేబియా
- స్టడీ సర్కిల్ ఏర్పాటుకు అడ్డంకులు తొలగించాలి
- సంక్షేమ శాఖ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, నవంబర్ 6, (మహాప్రభ)

మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. విద్య, సంక్షేమంతోపాటు హైదరాబాద్ ఓల్డ్ సిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాలను విస్తృతం చేస్తున్నామని వెల్లడించారు. శుక్రవారం ప్రజాభవన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖపై మంత్రి అహ్మదుద్దీన్‌తో కలిసి భట్టి విక్రమార్క ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. విద్యార్థివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, విద్యాసంస్థల నిర్మాణాలు, స్టడీ సర్కిల్ ఏర్పాటు, ఓల్డ్ సిటీ అభివృద్ధిపై చర్చించారు. -మిగతా 3 లో




భారత్‌తో ఫిలిప్పీన్స్

## బ్రహ్మోస్ డీల్!

- రెండో విడత క్షిపణుల కొనుగోలుకు మనీలా సన్నాహాలు
- సుమారు రూ.7,100 కోట్ల విలువైన ఒప్పందంపై చర్చలు
- 60 బ్రహ్మోస్ క్షిపణులు, ఐదు ప్రయోగ వ్యవస్థల కొనుగోలుకు ప్రతిపాదన
- తుది దశకు చేరిన చర్చలు
- దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడుకు కళ్లెం వేసే యత్నం
- తీరప్రాంత రక్షణను బలోపేతం చేసుకోవడంపై ఫిలిప్పీన్స్ దృష్టి
- 2022లోనే భారత్‌తో తొలి బ్రహ్మోస్ ఒప్పందం
- ధ్వని కంటే మూడు రెట్ల వేగంతో దూసుకెళ్లే క్షిపణి

## నెతన్యాహు ఔట్?

03

# ముసాయిదాలో పేర్లు గల్లంతైన ఓటర్లకు మరో అవకాశం!

**తెలంగాణ సహా 7 రాష్ట్రాలకు వర్తింపు**

**ఎన్నికల సంఘం ప్రకటన**




**న్యూఢిల్లీ నవంబర్ 6, (మహాప్రభ)**

ఏడు రాష్ట్రా ల్లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైన ఓటర్లకు తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకొనేందుకు మరో అవకాశం కల్పిస్తున్నట్టు భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) శుక్రవారం ప్రకటించింది. గణన పత్రాలు జారీ చేసినప్పటికీ గైర్హాజరు, స్థానచలనం, మరణం లేదా నకిలీ(ఏఎస్‌డీడీ)గా వర్గీకరించిన తర్వాత ముసాయిదా జాబితాల నుంచి తొలగింపునకు గురైన ఓటర్లకు ఈ ఆదేశం వర్తిస్తుంది.ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణ, నాగాలాండ్ రాష్ట్రాలు ఈ ఆదేశం పరిధిలోకి వస్తాయి. తుది ఓటర్ల జాబితాలో చేరే అవకాశాన్ని ఏ అర్హత గల ఓటరుకు కూడా నిరాకరించకుండా చూసేందుకు, నకిలీ నమోదులను నివారించేందుకు ఒక పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఈసీ ఆదేశించింది. ఏఎస్‌డీడీగా గుర్తించబడి, ఫలితంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరులేని ఓటరు రాష్ట్రంలోనే తన నివాస స్థలాన్ని మార్చుకున్న సందర్భాలలో అటువంటి ఓటరు ఫామ్-8 సమర్పించాల్సిన అవసరం లేదు. దానికి బదులుగా వారు ఇక్కడ అనుబంధం-సీ(అనెక్జర్-సీ) జతచేసిన డిక్లరేషన్‌తో(కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గాన్ని సూచిస్తూ) పాటు గణన పత్రాన్ని సమర్పించాలి అని ఈసీ తెలిపింది. సర్‌లో భాగంగా కొత్త నమోదు కోసం ఇప్పటికే ఫామ్-6 సమర్పించిన ఓటర్లు గణన ఫామ్, దానితో పాటు డిక్లరేషన్‌ను మళ్లీ సమర్పించాల్సిన అవసరం లేదని ఈసీ స్పష్టం చేసింది. నవంబర్ 3న కమిషన్ జారీ చేసిన వివరణకు అనుగుణంగా వారి దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని తెలిపింది. సంబంధిత ఓటర్లను సంప్రదించేందుకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లతో సమన్వయం చేసుకోవాలని బూత్ స్థాయి అధికారులను(బీఎల్‌ఓ) ఈసీ ఆదేశించింది.


# 2026.. రెండో అత్యంత వేడి సంవత్సరం



**న్యూఢిల్లీ నవంబర్ 6, (మహాప్రభ)**

ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్నాయి. 2026 ఇప్పటివరకు నమోదైన అత్యంత వేడి సంవత్సరాల్లో రెండో స్థానంలో నిలిచే అవకాశం ఉందని యూరోపియన్ యూనియన్ వాతావరణ పర్యవేక్షణ సంస్థ కోపర్నికస్ వెల్లడించింది. 2024 ప్రస్తుత రికార్డుల్లో అత్యంత వేడి సంవత్సరంగా ఉంది.2026లోనూ ఉష్ణోగ్రతలు అదే స్థాయికి చేరే లేదా దానిని అధిగమించే అవకాశం 20 శాతం వరకు ఉందని కోపర్నికస్ అంచనా వేసింది. ఈ ఏడాది సగటు పారిశ్రామికీకరణకు ముందుకాలం(1850-1900)తో పోలిస్తే ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.5 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం దాదాపు ఖాయమని తెలిపింది. 2026 అక్టోబర్ ప్రపంచ చరిత్రలోనే అత్యంత వేడి అక్టోబర్ నెలగా నమోదైంది.

# సీబీఎస్ఈ 10, 12 తరగతుల పరీక్షల షెడ్యూల్ విడుదల




**న్యూఢిల్లీ, నవంబర్ 6, (మహాప్రభ)**

నవంబర్ 6: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 10, 12 తరగతుల పరీక్షలు-2027 టైమ్ టేబుల్‌ను శుక్రవారం విడుదల చేసింది. 10వ తరగతి బోరు ?డపరీక్షలు 2027 ఫిబ్రవరి 17 నుంచి మార్చి 9 వరకు, 12వ తరగతి పరీక్షలు 2027 ఫిబ్రవరి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరుగుతాయని, పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి ప్రారంభం అవుతాయని అధికారులు తెలిపారు.పరీక్షల సన్నద్ధతకు ఇంకా 101 రోజుల వ్యవధి ఉందన్నారు. 10వ తరగతి బోర్డు పరీక్షలకు 26.5 లక్షల మంది, 12వ తరగతి పరీక్షలకు 19.8 లక్షల మంది హాజరవుతారు. 10వ తరగతి విద్యార్థులు 83 సబ్జెక్టుల్లో, 12వ తరగతి వారు 121 సబ్జెక్టుల్లో పరీక్ష రాస్తారు.

# పెట్రోల్‌లో 31.2% ఇథనాల్!

**-నిర్దేశించిన ప్రమాణాలకు మించి ఇథనాల్ మిశ్రమం**

**-కర్ణాటక ప్రభుత్వ పరీక్షల్లో వెల్లడి**




**న్యూఢిల్లీ నవంబర్ 6, (మహాప్రభ)**

చమురు మార్కెటింగ్ కంపెనీలు విక్రయించే పెట్రోల్‌లో నిర్దేశిత ఇథనాల్ 20%(ఈ20) మిశ్రమం కంటే గణనీయంగా ఎక్కువ ఉందని కర్ణాటక ప్రభుత్వం శుక్రవారం పేర్కొంది. వివిధ కంపెనీల పెట్రోల్ నమూనాలను పరీక్షించగా పలు నమూనాలలో ఇథనాల్ గాఢత 20%కి మించి ఉన్నట్టు గుర్తించామని, అధికంగా ఇథనాల్ కలపడం వల్ల వాహనదారులు ఆర్థిక నష్టాలకు గురయ్యేఅవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కర్ణాటక వ్యాప్తంగా ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్, షెల్ వంటి ప్రధాన చమురు విక్రయ సంస్థల నుంచి మొత్తం 63 నమూనాలను సేకరించారు. ఈ నమూనాలను మొదట ఆయా చమురు విక్రయ సంస్థల ప్రయోగశాలలకు పంపారు.వీటితో పాటు కొన్ని ప్రశ్నలను కూడా జత చేశారు. అందులో ప్రతి నమూనాలో ఉన్న ఇథనాల్ పరిమాణానికి సంబంధించిన వివరాలను కోరే ప్రశ్న కూడా ఉంది. అయితే, ఇథనాల్ పరిమాణంపై ఆయా కంపెనీలు స్పష్టమైన సమాధానాలు ఇవ్వలేదని, ఇందులో ఏదో తేడా ఉందనే అనుమానం రాష్ట్ర ప్రభుత్వానికి కలిగిందని సమాచారం. ప్రభుత్వం ఆ నమూనాలను స్వతంత్ర పరీక్షల కోసం ప్రైవేట్ ప్రయోగశాలలకు పంపింది. బెంగళూరు అర్బన్ సహా ఏడు జిల్లాల నుంచి సేకరించిన నమూనాల పరీక్షల్లో ఇథనాల్ గాఢత 20% అనే ప్రామాణిక స్థాయిని మించి ఉన్నట్టు తెలిసింది. ఈ నమూనాలను బెంగళూరుకు చెందిన శ్రీరామ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పరీక్షించింది. ఈ సంస్థకు నేషనల్ అక్రెడిటేషన్ ఆఫ్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ ల్యాబొరేటరీస్(ఎన్‌ఏబీఎల్) గుర్తింపు ఉంది. అంతేగాక ఈ సంస్థ ఐఎస్‌వో ధృవీకరణ పొందింది. ఇది ఈ20 ఇంధనం కాదు. ఇందులో ఇథనాల్ శాతం ఐవోసీఎల్ వద్ద 31.2% కంటే ఎక్కువగా, హెచ్‌పీసీఎల్ వద్ద 30.5%, బీపీసీఎల్ వద్ద 26.5%, నయారా వద్ద 26.1%, షెల్ వద్ద 25.5%గా ఉంది అని కర్ణాటక ప్రభుత్వం ప్రకటనలో వెల్లడించింది. ఈ పరిశోధన ఫలితాలు ఇంధన నాణ్యత నిర్దేశించిన ఇథనాల్ మిశ్రమానికి సంబంధించిన పరిమితిని పాటించడం, అలాగే తగ్గిన మైలేజీ, పెరిగిన వాహన నిర్వహణ ఖర్చుల రూపంలో వినియోగదారులపై పడే ప్రభావం గురించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. సరళంగా చెప్పాలంటే ఈ20 పెట్రోల్‌లో 20% ఇథనాల్, 80% పెట్రోల్ ఉండాలి. ఒకవేళ ఈ ఫలితాలు నిర్ధారణ అయితే 25.5% లేదా 30.5% ఇథనాల్ ఉన్న నమూనాలు నిర్ణీత ప్రమాణం నుంచి గణనీయంగా పక్కకు తొలగినట్టుగా పరిగణించాల్సి ఉంటుంది. ఉదాహరణకు హెచ్‌పీసీఎల్‌కి చెందిన ఒక రకమైన పెట్రోల్‌లో(ఎంఎస్-పవర్) 30. 5% ఇథనాల్ ఉండగా, మరొక రకమైన పెట్రోల్‌లో(ఎంఎల్) 27% ఇథనాల్ ఉన్నట్టు గుర్తించారు. బీపీసీఎల్‌కు చెందిన స్పీడ్ పెట్రోల్‌లో 26.5 శాతం, నయారా పెట్రోల్‌లో 26.1 శాతం, షెల్ పెట్రోల్‌లో 25.5 శాతం ఇథనాల్ ఉన్నట్టు ఫలితాల్లో తేలింది. బీపీసీఎల్‌కు చెందిన రెండు నమూనాలలో వరుసగా 24.2 శాతం, 22.6 శాతం ఇథనాల్ ఉండగా, హెచ్‌పీసీఎల్‌కు చెందిన ఒక నమూనాలో 22.4 శాతం, అలాగే ఐవోసీఎల్‌కు చెందిన మరో నమూనాలో 20.8 శాతం ఇథనాల్ ఉన్నట్టు నమోదైంది. మిగిలిన పెట్రోల్ నమూనాలలో నయారా పెట్రోల్‌లో ఇథనాల్ శాతం 20.6గా, బీపీసీఎల్ నమూనాలో 19.9గా, మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రోకెమికల్స్ లిమిటెడ్ నమూనాలో 19.2గా షెల్ నమూనాలో 13.5గా నమోదయ్యాయి.

# బంగారంలో కొత్త తరహా కల్తీ దందా!

**-యాసిడ్ పరీక్షలోనూ దొరకట్లే**

**-భార లోహాల పొడి కలిపి కృత్రిమంగా బరువు పెంపు**

**-కరిగించినప్పుడే బయట పడుతున్న అసలు విషయం**



**న్యూఢిల్లీ నవంబర్ 6, (మహాప్రభ)**

బంగారం కొనుగోలుదారులు, నగల వ్యాపారులను ఆందోళనకు గురిచేస్తున్న కొత్త తరహా కల్తీ దందా వెలుగులోకి వచ్చింది. బంగారంలో రుథేనియం, ఇరిడియం, ఓస్మియం వంటి భార లోహాల సన్నని పొడిని కలిపి దాని బరువును కృత్రిమంగా పెంచుతున్నారు. ఈ కల్తీ బంగారం అసలైన బంగారంలా ఉండటమే కాకుండా సాధారణంగా చేసే యాసిడ్ పరీక్ష, టచ్‌స్టోన్(గీటురాయి) పరీక్షల్లోనూ దొరుకడం లేదు. నగలను తయారు చేసేందుకు బంగారాన్ని కరిగించినప్పుడు మాత్రమే అసలు మోసం బయటపడుతున్నది. ఈ కొత్త తరహా కల్తీని మార్కెట్లో 'గోల్డ్ పౌడర్'గా పిలుస్తున్నట్టు వ్యాపార వర్గాలు చెప్తున్నాయి. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సరాఫా మార్కెట్లో పనిచేస్తున్న పలువురు నగల తయారీ కళాకారులు బంగారం నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఇండోర్ సిల్వర్, గోల్డ్ అండ్ జ్యువెలరీ ట్రేడర్స్ అసోసియేషన్ అత్యవసర సమావేశం నిర్వహించింది. బులియన్ వ్యాపారులు, మధ్యవర్తులు బంగారం కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. 99.50 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం వ్యాపారానికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్టు స్థానిక వ్యాపారవర్గాలు తెలిపాయి. మూడేండ్లుగా భారీ లోహాల కల్తీ ఫిర్యాదులు రుథేనియం, ఇరిడియం, ఓస్మియం వంటి లోహాలను బంగారంలో కలుపుతున్నారన్న ఫిర్యాదులు గత రెండు మూడేండ్లుగా వస్తున్నాయని వ్యాపారులు చెప్తున్నారు. వీటి సాంద్రత ఎక్కువగా ఉండటంతో తక్కువ పరిమాణంలో కలిపినా బంగారం మొత్తం బరువు పెరుగుతుంది. మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ మార్గాల ద్వారా ఈ కల్తీ పదార్థాలు భారత మార్కెట్లకు చేరుతున్నట్టు అనుమానిస్తున్నారు. వీటిని చైనాలో తయారు చేస్తున్నారన్న సందేహాలు కూడా ఉన్నప్పటికీ, వాటి మూలాలపై స్వతంత్రంగా నిర్ధారణ కాలేదు. సాధారణ యాసిడ్, గీటురాయి పరీక్షలతో పాటు పాతతరహా క్యారెట్ పరీక్షా యంత్రాలు కూడా ఈ కల్తీని గుర్తించడంలో విఫలమవుతున్నట్టు వ్యాపారులు చెప్తున్నారు. ఎక్స్‌రే ఫ్లోరోసెన్స్ (ఎక్స్ఆర్ఎఫ్) పరీక్షలు, ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులతో బంగారంలోని ఇతర లోహాల ఉనికిని గుర్తించే అవకాశం ఉన్నది. అందువల్ల బంగారం కొనుగోలు, విక్రయాల్లో నాణ్యతా పరీక్షలను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఏర్పడింది.

# ఝాన్సీ రెడ్డి జోలికొస్తే ఖబడ్దార్.. కాంగ్రెస్ శ్రేణుల హెచ్చరిక

**-ఝాన్సీ రెడ్డికి వస్తున్న ప్రజాధారణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాల విషప్రచారాలు...**

**-ప్రజాక్షేత్రంలో ఝాన్సీ రెడ్డి బలం చూపిస్తాం..**

**-వ్యక్తిగత విమర్శలతో నాయకత్వాన్ని దెబ్బతీయలేరు.. కాంగ్రెస్ నేతల ఘాటు కౌంటర్**

**- ప్రతి పక్షాలు అభివృద్ధిపై చర్చకు రండి.. నిరాధార ఆరోపణలు మానుకోండి: కాంగ్రెస్ నాయకులు**

**-పాలకుర్తిలో రాజకీయ ప్రకంపనలు.. ఝాన్సీ రెడ్డిపై ఆరోపణలకు కాంగ్రెస్ ఎదురుదాడి**








**పాలకుర్తి - నవంబర్ 6 ( మహాప్రభ )**

పాలకుర్తి నియోజకవర్గ రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం మొదలైంది. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిపై వస్తున్న విమర్శలు, ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా స్పందించారు. ప్రజాసేవతో ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న నాయకురాలిపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. విమర్శలతో నాయకత్వాన్ని దెబ్బతీయలేరని, ప్రచారాలతో ప్రజాభిమానాన్ని చెరపలేరని కాంగ్రెస్ శ్రేణులు స్పష్టం చేశారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండలం ప్రధాన కార్యదర్శి మాహంకాళి దేవేందర్ ప్రతిపక్షాల ఆరోపణలకు గట్టిగా సమాధానమిచ్చారు.

**ఝాన్సీయశస్విని రెడ్డిల నాయకత్వానికి పెరుగుతున్న ప్రజాఆదరణ.. ప్రతిపక్షాల్లో కలవరం..**

పాలకుర్తి నియోజకవర్గంలో మహిళా నాయకత్వం బలంగా ముందుకు సాగడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఒకవైపు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజాప్రతినిధిగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తుండగా, మరోవైపు ఝాన్సీ రెడ్డి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, కార్యకర్తలకు మార్గదర్శకత్వం అందించడం వంటి బాధ్యతల్లో చురుకుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఝాన్సీ రెడ్డి మార్గదర్శకత్వం, యశస్విని రెడ్డి నాయకత్వం పాలకుర్తి కాంగ్రెస్‌కు ప్రధాన బలంగా మారాయని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న ప్రజల్లో ఝాన్సీ యశస్విని రెడ్డిలకు వస్తున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేకనే రాజకీయ ప్రత్యర్థులు విమర్శల మార్గాన్ని ఎంచుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు

**రాజకీయాల్లోకి రాకముందే సేవా బాట.. ఇదే ఝాన్సీ రెడ్డి ప్రత్యేకత.. : కాంగ్రెస్ నాయకులు**

ఝాన్సీ రెడ్డి దంపతులు రాజకీయాల్లోకి రాకముందే సామాజిక సేవకు పెద్దపీట వేశారని కాంగ్రెస్ నాయకులు గుర్తుచేశారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో సుమారు కోటి రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి సహకరించడంతో పాటు పాలకుర్తి నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సహాయం చేయడం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగడం ఆమెకు మొదటి నుంచి అలవాటేనని పేర్కొన్నారు.

**అభివృద్ధి కనిపించదా.. ఆరోపణలే కనిపిస్తున్నాయా?**

ప్రజలకు చేసిన సేవలను పక్కనపెట్టి వ్యక్తిగత అంశాలను తెరపైకి తీసుకురావడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయా అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పనిచేస్తోందని చెప్పారు. అభివృద్ధి, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చకు రావాలని, వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

**మా నాయకురాలిపై విమర్శలు చేస్తే.. సమాధానం చెప్పడానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం..**

ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ప్రజాసేవ చేస్తున్న నాయకత్వానికి పార్టీ శ్రేణుల అండ ఉంటుందని, నాయకురాళ్ల ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలోనే ఎవరి బలం ఎంతో తేలుతుందని అన్నారు.

**ప్రచారాలు తాత్కాలికం.. ప్రజల అభిమానం శాశ్వతం..**

సోషల్ మీడియాలోనో, ఇతర ప్రచార మాధ్యమాల్లోనో వచ్చే ప్రతి కథనం ప్రజల విశ్వాసాన్ని మార్చలేదని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. రాజకీయ నాయకుల పనితీరుకు ప్రజలే అసలైన గీటురాయని, ప్రజాసేవే నాయకత్వానికి శాశ్వత గుర్తింపు తెస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వల్లపు యాకయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాస్, చెవిటి సదాకర్, జాటోత్ రవి నాయక్, సోమవారం ఐలయ్య, ఎనగందుల శ్రీనివాస్, జాటోత్ సురేష్, దొంగరి శంకర్, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చోరబాటుదారుల కోసమే రాహుల్ యాత్రలు

డెహ్రాడూన్



రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు బచావో యాత్ర వాస్తవానికి చోరబాటుదారులను కాపాడే యాత్రగా మారిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. ఓటర్ల జాబితాల నుంచి, దేశం నుంచి అక్రమ వలసదారులను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. అక్రమ ప్రార్థనా స్థలాలు, మదర్సాల తొలగింపుపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారని.. హల్ద్వానీలో 29 ఎకరాల భూమికి సంబంధించిన ఆక్రమణల తొలగింపు అంశాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం యూనివర్సిటీ ఏర్పాటు గురించి మాట్లాడుతున్నదని, బీజేపీ మాత్రం ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి విముక్తం చేస్తోందని చెప్పారు. ఉత్తరాఖండ్లో వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు గాను 65కి పైగా సీట్లు సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. ఉత్తరాఖండ్ 26వ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా డెహ్రాడూన్లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలవాలని, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఉత్తరాఖండ్ లో పర్యాటక రంగం 380 శాతం వృద్ధి సాధించిందని.. గతంలో మనీ ఆర్డర్ ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం తోందన్నారు. వలసలను అరికట్టడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. దేవభూమి ఉత్తరాఖండ్ను దేశ సంస్కృతిక రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. సరిహద్దు భద్రత విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని, సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడిలు, ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశ రక్షణ సామర్థ్యాన్ని చాటిందని పేర్కొన్నారు. వైబ్రంట్ విలేజ్ కార్య క్రమం కింద 51 సరిహద్దు గ్రామాల్లో రూ.270 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేప దుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రూ. 1,475 కోట్ల విలువైన 63 అభివృద్ధి ప్రాజెక్టులను అమిత్ షా ప్రారంభం, శంకుస్థాపన చేశారు.

## నేటి నుంచి సీజేపీ రెండో దశ నిరసనలు

కొచ్చి:



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా కాక్ రోచ్ జనతా పార్టీ (సీజేపీ) మరోసారి ఆందోళన బాట పట్టింది. రెండో దశ నిరసనల్లో భాగంగా శనివారం కేరళలోని కొచ్చిలో కార్యక్రమం నిర్వహించనుంది. సాయంత్రం 4 గంటలకు రాజేంద్ర మైదానంలో జరిగే నిరసనలో పాల్గొనాలని పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్నే మద్దతుదారులకు పిలుపునిచ్చారు. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. ఎస్ఐఆర్ను రద్దు చేయాలి' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. గత కొన్ని నెలలుగా సీజేపీ దేశవ్యాప్తంగా పలు అంశాలపై నిరసనలు నిర్వహిస్తోంది. నీట్ పరీక్షలో అక్రమాలు జరిగాయంటూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, ఇతర సమస్యలపై ఆగస్టులో 'స్కూల్ ఠీక్ కరో' పేరుతో దేశవ్యాప్త ప్రచారాన్ని చేపట్టింది. సెప్టెంబర్ చివరి నుంచి ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ ఎస్ఐఆర్కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించింది. ఈ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. అక్టోబర్ 13న ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద నిర్వహించిన నిరసన సందర్భంగా సీజేపీ సహ కన్వీనర్లు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా అరెస్టయ్యారు. నిరసనలకు అనుమతి లేని ప్రాంతంలోకి ప్రవేశించి జాతీయ జెండా ఎగురవేసిన ఘటనపై వారిపై కేసులు నమోదయ్యాయి. అక్టోబర్ 16న పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్నేను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో దసరా సందర్భంగా విడుదల చేసిన వీడియో సందేశంలో దీప్నే ఆందోళనలకు తాత్కాలిక విరామం ప్రకటించారు. మద్దతుదారులు తమ కుటుంబాలతో సమయం గడిపేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తాజాగా కొచ్చిలో నిరసనకు పిలుపునివ్వడంతో సీజేపీ తిరిగి ఉద్యమ కార్యాచరణను ప్రారంభించినట్లయింది. ఎస్ఐఆర్ రద్దు డిమాండ్తో రెండో దశ ఆందోళనలను ఉధృతం చేయాలని పార్టీ భావిస్తోంది.

# నెతన్యాహు ఔట్?

**ప్రతిపక్ష కూటమికి అరబ్ పార్టీల మద్దతు**
**ఇజ్రాయెల్ కొత్త ప్రధానిగా గాడి ఐసెన్కోట్!**

న్యూఢిల్లీ,

గతవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల తర్వాత తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపక్ష కూటమి నాయకుడు గాడి ఐసెన్కోట్ను సిఫార్సు చేయనున్నట్లు ఇజ్రాయెల్లోని అతిపెద్ద అరబ్ రాజకీయ కూటమి జాయింట్ లిస్ట్ గురువారం ప్రకటించింది.జాయింట్ లిస్ట్ మద్దతుకు తోడు నెతన్యాహు చిరకాల మిత్రపక్షమైన యునైటెడ్ తోరా జుడాయిజం(యూటీజే) ఏ అభ్యర్థినీ సిఫార్సు చేయకూడదని తీసుకున్న నిర్ణయం ఐసెన్కోట్ స్థానాన్ని బలోపేతం చేసింది. ప్రభుత్వ ఏర్పాటు బాధ్యతను గాడి ఐసెన్కోట్కు అప్పగించాలని సిఫార్సు చేయాలనే తమ నిర్ణయాన్ని దేశాధ్యక్షుడు హెర్జాగ్కు తెలియచేయనున్నట్లు జాయింట్ లిస్ట్ తెలిపింది. జాయింట్ లిస్ట్కు 11, రామ్ 8 స్థానాలను దక్కించుకుంది.

## రైతుల కన్నీళ్లు ప్రభుత్వానికి కనిపించడం లేదా?

(మొదటి తరువాయి)

మూసీ సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ, ఫుట్బాల్ వంటి కార్యక్రమాలకు నిధులు ఉంటున్నాయని, రైతులకు ఇవ్వడానికి మాత్రం డబ్బుల్లేవా? అని ప్రశ్నించారు. రైతుల కన్నీళ్లు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని నిలదీశారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, రేవంత్ ప్రభుత్వం తీసుకొచ్చిన కరువని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో ఎన్ని గంటలు మోటార్లు నడిపారో వెల్లడిస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ నీళ్లు విడుదల చేస్తే చంద్రబాబు వాటిని వినియోగించుకున్నారని విమర్శించారు. రైతు భరోసా నిధులు జమ అయినట్లు తప్పుడు సందేశాలు పంపించారని, ఫేక్ మెసేజ్లు పంపిన వారిని గుర్తించి అరెస్టు చేయాలని కోరారు. కరువు మండలాల ప్రకటనలో ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించిందని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాలను విస్మరించిందని ఆరోపించారు. కరువును కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకు ఉపయోగించుకుంటోందని మండిపడ్డారు. రేవంత్ పాలనకు సున్నా మార్కులు వేయొచ్చని హరీశ్రావు వ్యాఖ్యానించారు. గతంలో కేసీఆర్ హయాంలో 24 గంటల విద్యుత్ సరఫరా జరిగేదని, ప్రస్తుత ప్రభుత్వంలో 12 గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. మెదక్ జిల్లాపై ముఖ్యమంత్రి చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సింగూరు ప్రాజెక్టులో తాగునీటి సమస్య ఏర్పడిందని, సంగారెడ్డి జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సంస్థలకు నీరు అందించే పరిస్థితి లేదని అన్నారు. బీరు కంపెనీలకు మాత్రం నీరు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో రైతుల సమస్యలపై చర్చిస్తారని ఆశించామని, కానీ గ్లోబల్ సమ్మిట్, ఫ్యూచర్ సిటీ అంశాలకే ప్రాధాన్యం ఇచ్చి రైతులను విస్మరించారని విమర్శించారు. బోరు, మోటారు వేయించుకోవాలన్నా ఎమ్మెల్యే వద్ద, కలెక్టర్ వద్ద నిధులు లేని పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సింగూరు ప్రాజెక్టు నీటిని కోల్పోయి ఎండిపోయే పరిస్థితి వచ్చిందని హరీశ్రావు ఆరోపించారు.

# కొడంగల్పై నిధుల వర్షం!

(మొదటి తరువాయి)

శాఖ అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్ శివారులోని ఔటర్ రింగ్రోడ్డు నుంచి నేరుగా కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక పార్కులు, ఎడ్యుకేషన్ హబ్లకు చేరుకునేలా గ్రీన్ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఇటీవలే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. మొత్తం రూ.5,060 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఔటర్ రింగ్రోడ్డులోని బుద్వేల్ (కొత్వాల్గూడ) నుంచి శాబాద్, పరిగి మీదుగా కొడంగల్ వైపు వెళ్లే జాతీయ రహదారి 167(ఎస్)ను ఈ గ్రీన్ఫీల్డ్ రేడియల్ రోడ్డుతో అనుసంధానించనున్నారు. ఈ మార్గం దుద్యాల, హకీంపేట ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక పార్కులు, ఎడ్యుకేషన్ హబ్ల మీదుగా సాగనుంది. ఈ రహదారి అందుబాటులోకి వస్తే హైదరాబాద్ ఔటర్ రింగ్రోడ్డు నుంచి కొడంగల్ ప్రాంతానికి రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం రెండో దశ పనులకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ దశ పనుల కోసం ప్రభుత్వం రూ.2,100 కోట్లను మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా ఆయా ప్రాంతాల్లో సాగునీటి సదుపాయాలను మెరుగుపరచాలన్న లక్ష్యంతో పనులు చేపడుతున్నారు. గతంలో కొడంగల్ పర్యటనకు వచ్చిన సందర్భంగా రెండో దశ పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఆ మేరకు ప్రక్రియ పూర్తికావడంతో ఇప్పుడు పనులకు శ్రీకారం చుట్టనున్నారు. వికారాబాద్, నారాయణపేట జిల్లాల్లో విస్తరిస్తున్న ఆయిల్పామ్ సాగుకు అనుబంధంగా కొడంగల్లో రిఫైనరీ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. ఈ రెండు జిల్లాల్లో రైతులతో ఆయిల్పామ్ సాగు ఒప్పందాలు చేసుకుంటున్న ఎకోపామ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ పరిశ్రమ నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకోసం హకీంపేటలో 30 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. పరిశ్రమ నిర్మాణానికి సంబంధించి నిర్వహించే భూమిపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. స్థానికంగా ఆయిల్పామ్ పంటకు ప్రాసెసింగ్, రిఫైనింగ్ సదుపాయం కల్పించే దిశగా ఈ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో నిర్మాణం పూర్తిచేసుకున్న పలు ప్రభుత్వ భవనాలను సీఎం రేవంత్రెడ్డి ప్రారంభించనున్నారు. హకీంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బొంరాస్పేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, నూతన పోలీస్స్టేషన్ భవనాలను ప్రారంభించనున్నారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో పోలీస్స్టేషన్తో పాటు నూతన సర్కిల్ కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. దుద్యాల మండల కేంద్రంలో సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, పోలీస్స్టేషన్ భవనాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. దౌల్తాబాద్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, కోస్గిలో సైన్స్ మ్యూజియం భవనాన్ని కూడా ప్రారంభించనున్నారు. వీటితో పాటు కొడంగల్ నియోజకవర్గంలో కొత్తగా నిర్మించనున్న మరికొన్ని భవనాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా శనివారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్లో దుద్యాల మండలం హకీంపేటకు చేరుకుంటారు. అక్కడ మెగా రైతుమేళాను ప్రారంభించి రైతులు, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, వ్యవసాయ రంగ నిపుణులతో సమావేశమవుతారు. రైతుమేళాలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, పారిశ్రామిక ప్రదర్శనలను సందర్శించనున్నారు. మొదటి రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారు. రెండో రోజు కొడంగల్లోని తన నివాసం నుంచి నేరుగా హకీంపేటలో ఏర్పాటు చేసిన మెగా రైతుమేళాకు చేరుకుంటారు. అక్కడ మహిళలతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకునే కార్యక్రమం ఉండనుంది. మూడో రోజు హకీంపేటలో నిర్వహించే రైతుసభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. మూడు రోజుల పాటు సీఎం కొడంగల్లోనే ఉండనున్న నేపథ్యంలో అధికారులు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారు. మెగా రైతుమేళాకు పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా వ్యవసాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది.

# హైదరాబాద్లో అడుగంటుతున్న భూగర్భ జలాలు!

(మొదటి తరువాయి)

పరిధిలో సెప్టెంబర్లో భూమికి 11.58 మీటర్ల లోతులో ఉన్న నీటి మట్టం అక్టోబర్ నాటికి 12.59 మీటర్లకు పడిపోయింది. గతేడాది అక్టోబర్లో ఇదే ప్రాంతంలో సగటు నీటి మట్టం 5.42 మీటర్ల లోతులో ఉండగా, ఈ ఏడాది ఏకంగా 7.17 మీటర్లు తగ్గింది. నగరంలోని 46 మండలాల్లో ఏర్పాటు చేసిన 107 పీజోమీటర్ల ద్వారా ఈ వివరాలను సేకరించారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. కూకట్పల్లిలో అత్యధికంగా 22.88 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి. శంకర్పల్లిలో 21.81 మీటర్లు, మేడిపల్లిలో 20.31 మీటర్ల లోతులో నీటి మట్టాలు నమోదయ్యాయి. అమీర్పేట, కుత్బుల్లాపూర్, సరూర్నగర్, పటాన్చెరు, ఉప్పల్ ప్రాంతాల్లోనూ నీరు 15 మీటర్లకు పైగా లోతుకు చేరింది. ఈ పరిస్థితికి ప్రధాన కారణం వర్షాభావమే. జూన్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు హైదరాబాద్ పట్టణ ప్రాంతంలో సాధారణంగా 729 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 484 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. అంటే సుమారు 34 శాతం లోటు ఏర్పడింది. దీంతో భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగి ప్రజలు ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు గతేడాది అక్టోబర్లో 87,056 ట్యాంకర్లను సరఫరా చేయగా, ఈ ఏడాది అదే నెలలో ఆ సంఖ్య 2,20,887కు చేరింది. ఇది 153.7 శాతం పెరుగుదల. మరోవైపు అక్రమ బోరుబావులపై హైడ్రా చర్యలు చేపట్టింది. నీటి వృథాను అరికట్టేందుకు జలమండలి 'పానీ' మొబైల్ యాప్ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రతి ఒక్కరూ రోజుకు 20 నుంచి 25 లీటర్ల నీటిని ఆదా చేయాలని జలమండలి ఎండీ కె. అశోక్రెడ్డి సూచించారు. వర్షపు నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. లేకుంటే రానున్న రోజుల్లో నగరంలో తాగునీటి సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

# నేడు న్యూజిలాండ్తో రెండో వన్డే

వెల్లింగ్టన్



న్యూజిలాండ్తో ఐదు వన్డేల సిరీస్లో భాగంగా రెండో పోరుకు టీమిండియా సిద్ధమైంది. తొలి వన్డేలో ఆతిథ్య జట్టును ఓడించి 1-0 ఆధిక్యంలో ఉన్న గిల్ సేన.. నేడు (శనివారం) వెల్లింగ్టన్లోని హెచ్ఎన్జెడ్ఆర్ స్టేడియంలో జరిగే రెండో మ్యాచ్లోనూ గెలిచి ఆధిక్యాన్ని 2-0కు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు తొలి మ్యాచ్లో ఓటమి చవిచూసిన న్యూజిలాండ్ ఈసారి ఎలాగైనా గెలిచి సిరీస్ను సమం చేయాలని భావిస్తోంది. తొలి వన్డేలో అర్ధశతకంతో ఆకట్టుకున్న విరాట్ కోహ్లీ మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడతాడని భారత్ ఆశిస్తోంది. గత మ్యాచ్లో డకౌట్ అయిన రోహిత్ శర్మ ఈసారి బ్యాట్ ఝుళిపించాలని అభిమానులు కోరుకుంటున్నారు. కెప్టెన్ శుభ్మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ కూడా రాణిస్తే భారత బ్యాటింగ్ బలంగా మారనుంది. అక్షర్ పటేల్, నమన్ ధీర్, అన్షుల్ కంబోజ్ కూడా బ్యాటింగ్లో తమ వంతు సహకారం అందించాల్సి ఉంది. బౌలింగ్ విభాగంలో భారత్ మార్పులు చేసే అవకాశముంది. తొలి మ్యాచ్లో ఆశించిన స్థాయిలో రాణించని ఆకిబ్ నబీ స్థానంలో హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్కు అవకాశం దక్కవచ్చని తెలుస్తోంది. మరోవైపు పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తే కుల్దీప్ యాదవ్ను తుది జట్టులోకి తీసుకునే అవకాశముంది. అర్ష్దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్, అన్షుల్ కంబోజ్లతో భారత బౌలింగ్ విభాగం పటిష్టంగా కనిపిస్తోంది. అయితే ఈ మ్యాచ్కు వర్షం ముప్పు పొంచి ఉంది. శుక్రవారం కురిసిన భారీ వర్షంతో ఇరు జట్ల ప్రాక్టీస్ సెషన్లు రద్దయ్యాయి. శనివారం కూడా 60 నుంచి 75 శాతం వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. వర్షం అంతరాయం కలిగిస్తే ఓవర్లను కుదించి డక్వర్త్ లూయిస్ పద్ధతిలో ఫలితాన్ని నిర్ణయించే అవకాశం ఉంది. మ్యాచ్ పూర్తిగా రద్దయినా భారత్ 1-0 ఆధిక్యంలోనే కొనసాగుతుంది. వెల్లింగ్టన్ పిచ్ సాధారణంగా పేసర్లకు అనుకూలిస్తుంది. కొత్త బంతితో స్వింగ్, సీమ్ కదలికలు లభించే అవకాశం ఉండటంతో బ్యాటర్లు జాగ్రత్తగా ఆడాల్సి ఉంటుంది. ఇక్కడ తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు 250-255 పరుగులుగా ఉంది. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 7.30 గంటలకు మొదలవుతుంది. సోనీ స్పోర్ట్స్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది.

## దిల్లీలో గాలి పీల్చడమంటే.. 30 సిగరెట్లు తాగినట్లే!

న్యూఢిల్లీ:

దేశ రాజధాని దిల్లీ--ఎన్సీఆర్లో ప్రమాదకర స్థాయికి చేరుతున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దిల్లీలో గాలి పీల్చడం రోజుకు 30 సిగరెట్లు తాగిన దానితో సమానమని అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ కోర్టుకు నివేదించారు. కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని వివరించారు. ఈ అంశంపై సుమోటోగా విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహన్లతో కూడిన ధర్మాసనం.. కాలుష్య నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించింది. దిల్లీ--ఎన్సీఆర్లో వాహనాల రద్దీ వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటని ధర్మాసనం అభిప్రాయపడింది. రహదారులపై బంపర్ టు బంపర్ ట్రాఫిక్ కొనసాగుతోందని సీజేఐ వ్యాఖ్యానించారు. తగినంత ప్రజా రవాణా అందుబాటులో లేకపోవడం సమస్యను మరింత తీవ్రం చేస్తోందని అమికస్ క్యూరీ పేర్కొన్నారు. సరిహద్దు టోల్ప్లాజాల వద్ద వాహనాలు ఎక్కువసేపు నిలిచిపోకుండా చూడాలన్న గత ఆదేశాలు పూర్తిస్థాయిలో అమలుకావడం లేదని తెలిపారు. డీజిల్ రిక్షాలను దశలవారీగా తొలగించే చర్యలు చేపడుతున్నట్లు కేంద్రం కోర్టుకు వివరించింది. పంట వ్యర్థాల దహనంపైనా ధర్మాసనం కీలక సూచనలు చేసింది. నవంబర్ 5న దిల్లీలో నమోదైన కాలుష్యంలో పంట వ్యర్థాల దహనం వాటా 14 శాతంగా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. రైతులకు ముందుగానే పంట వ్యర్థాల కొనుగోలు ధరను ప్రకటించాలని సీజేఐ సూచించారు.

## భారత్తో ఫిలిప్పీన్స్ బ్రహ్మోస్ డీల్!

న్యూఢిల్లీ: దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకు ఫిలిప్పీన్స్ తన రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచుకుంటోంది. ఇందులో భాగంగా భారత్ నుంచి మరో విడత బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులను కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సుమారు 800 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.7,100 కోట్లు) విలువైన ఈ ఒప్పందంలో 60 క్షిపణులు, ఐదు లాంచ్ వ్యవస్థలను కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన చర్చలు తుది దశకు చేరుకున్నట్లు సమాచారం. 2022లోనే భారత్తో ఫిలిప్పీన్స్ 375 మిలియన్ డాలర్ల విలువైన తొలి బ్రహ్మోస్ ఒప్పందం చేసుకుంది. ఆ క్షిపణులను తన నావికాదళంలో చేర్చుకుంది. అయితే దక్షిణ చైనా సముద్రంలో చైనా యుద్ధనౌకల కదలికలు, చొరబాట్ల నేపథ్యంలో తీరప్రాంత రక్షణను మరింత బలోపేతం చేయాలని అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్ ప్రభుత్వం నిర్ణయించింది. తాజా ఒప్పందంలో తమ అవసరాలకు అనుగుణంగా కొన్ని మార్పులు కోరినట్లు తెలుస్తోంది. బ్రహ్మోస్ క్షిపణి ధ్వని కంటే దాదాపు మూడు రెట్ల వేగంతో ప్రయాణించగల సూపర్ సోనిక్ ఆయుధం. భూమి, సముద్రం, గగనతలం నుంచి ప్రయోగించే సామర్థ్యం దీనికి ఉంది. చైనాతో ఉద్రిక్తతల నేపథ్యంలో ఫిలిప్పీన్స్ తీర రక్షణకు ఈ క్షిపణులు కీలకంగా మారనున్నాయి.

# మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ మైనార్టీల విద్యా అవకాశాల విస్తరణకు నిధుల విడుదలలో ఎలాంటి జాప్యం, అంక్షలు ఉండబోమని భరోసా ఇచ్చారు. నాంపల్లిలోని హజ్హౌస్ పక్కన కొన్నేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన బహుళ అంతస్తుల భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల విస్తరణకు వినియోగించిన వక్ఫ్ భూములకు సంబంధించి జీహెచ్ఎంసీ నుంచి వక్ఫ్ బోర్డుకు రావాల్సిన నిధుల్లో రూ.25 కోట్లను ఈ భవన నిర్మాణానికి కేటాయించాలని సూచించారు. కార్యచరణ ప్రణాళిక రూపొందించి పనులు వేగవంతం చేయాలన్నారు. భవనం పూర్తయితే మైనార్టీ విద్యార్థుల కోసం స్టడీ సర్కిళ్లతోపాటు సంక్షేమ శాఖకు చెందిన వివిధ కార్యాలయాలను ఏర్పాటు చేయొచ్చు అని తెలిపారు. విద్యా సంస్థల భవనాల నిర్మాణాల బిల్లుల చెల్లింపుల్లో జాప్యం చేయవద్దు, పాఠశాలలు, స్టడీ సర్కిళ్లు, ఇతర విద్యాసంస్థలకు అవసరమైన నిధులను సకాలంలో విడుదల చేయాలని ఆదేశించారు. ముఘల్పురా, బండ్లగూడలో ఏర్పాటు చేయాల్సిన రెండు స్టడీ సర్కిళ్లకు ఉన్న అడ్డంకులను తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. ఈ కేంద్రాల నిర్వహణకు భవనాలు ఇచ్చేందుకు ఎంఐఎం శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ సమ్మతి వ్యక్త చేయమ్మా, ప్రతిపాదనలను అధికారికంగా సమర్పించాలని కోరారు.

విదేశీ విద్యకు విస్తృత అవకాశాలు

మైనార్టీ విద్యార్థుల కోసం అమలు చేస్తున్న ఓల్స్?రీన్ స్కాలిర్షిప్ పథకం పరిధిని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. విదేశాల్లో విద్యనభ్యసించేందుకు అర్హులైన విద్యార్థులు వెళ్లగలిగే దేశాల జాబితాలో ఈజిప్ట్, సౌదీ అరేబియాలను చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నమన్నారు. మరిన్ని అవకాశాలు కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. షాదీ ముబారక్ పథకం, ఇస్లామిక్ కల్చరల్ సెంటర్కు ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపు, రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనార్టీల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ప్రీమెట్రిక్ స్కాలిర్షిప్ల విడుదలపైనా సమీక్షించారు. క్రైస్తవ మైనార్టీల సమస్యలను పరిశీలించి పరిష్రిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎంఐఎం శాసనసభపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, కార్యదర్శి బి.షఫీఉల్లా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రాకపోకలకు అడ్డంకులు తొలగిస్తాం..!!

**-కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు!!**

**-మార్నింగ్ వాక్‌లో క్షేత్రస్థాయి పరిశీలన..!!**

**-గాంధీ చౌక్‌లో సులభ్ కాంప్లెక్స్, చిరు వ్యాపారులకు నూతన దుకాణాల ఏర్పాటుకు చర్యలు!!**



**వనపర్తి నవంబర్ 6 మహాప్రభ**

వనపర్తి పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. శుక్రవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా పట్టణ శివారులోని 11, 13వ వార్డుల పరిధిలో ఉన్న కాలువను పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నల్లచెరువు, తాళ్ల చెరువులు నిండిన సమయంలో అలుగు ద్వారా భారీగా నీరు ప్రవహిస్తుండటంతో కాలువ అవతల ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణం చేపడితే రైతుల రాకపోకలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే చేపట్టేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గాంధీ చౌక్‌లో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. గతంలో పోలీస్ స్టేషన్ ఉన్న స్థలంలో సులభ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. అదే సమయంలో అక్కడి దుకాణదారులకు ఇబ్బంది కలగకుండా, సమీపంలోని హనుమాన్ ఆలయ లైన్‌లో ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఇక్కడ నూతన దుకాణాలను నిర్మించి వారికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు దుకాణాల నిర్మాణానికి సంబంధించిన పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. తమ జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయంగా నూతన దుకాణాలు ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే నిర్ణయంపై దుకాణదారులు హర్షం వ్యక్తం చేశారు. తమకు దుకాణాలు నిర్మించి ఇస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి ఎస్ ఎల్ ఎన్ రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా జర్నల్ సెక్రెటరీ బ్రహ్మంచారి, అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, ఖాదర్ పాషా, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**-రోగుల ఫిర్యాదులతో స్పందన..**

**-విధుల్లో నిర్లక్ష్యంపై ఆగ్రహం, సమయపాలన పాటించాలని సిబ్బందికి ఆదేశం**



**ఎల్లారెడ్డి, నవంబర్ 6, (మహాప్రభ)**

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు, సిబ్బంది పనితీరుపై రోగుల నుంచి అందిన ఫిర్యాదుల నేపథ్యంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలను స్వయంగా పరిశీలించి, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విధుల్లో సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించేందుకు హాజరు రికార్డులను తనిఖీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులు, నర్సింగ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, రోగులకు నిరంతరం అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవలు, మందుల లభ్యత, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్ నిర్వహణను కూడా పరిశీలించి, నిరంతరం పరిశుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్యం అందించడం అధికారుల బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోగులతో మానవీయంగా,ఆప్యాయంగా వ్యవహరిస్తూ వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.

# వేసవి ముగిసే వరకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్**



**అనపర్తి నవంబర్ 6 మహాప్రభ**

ప్రభుత్వ పథకాలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేసి, నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల కింద కేటాయించిన నిధులను జనవరి మొదటి వారంలోగా గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, హాజరు శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలు నాణ్యతతో అమలయ్యేలా చూడాలని, పాఠశాలలను అధికారులు తరచూ సందర్శించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. చేతిపంపులు, బోర్‌వెల్లు, బహిరంగ బావులు తదితర తాగునీటి వనరులకు అవసరమైన మరమ్మతులు నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని, జిల్లా స్థాయిలో తాగునీటి కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి వారం సరఫరా పరిస్థితిని సమీక్షించాలని తెలిపారు. మిషన్ భగీరథ పైప్‌లైన్లలో నీటి వృథాను అరికట్టి, అక్రమ కనెక్షన్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వి బి జి రామ్ జి పథకం ద్వారా నాణ్యమైన పనులు చేపడుతూ అత్యధిక సంఖ్యలో కూలీల నమోదును పెంచి, నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించేలా 'మన ఇసుక-మన వాహనం' యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. అదేవిధంగా లబ్ధిదారులకు సబ్సిడీపై సిమెంట్ బస్తాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీసీ అనంతరం జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మాట్లాడుతూ మిషన్ భగీరథ అధికారులు 2027 జూన్ వరకు జిల్లాలో తాగునీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా బీబీజీ రాంజీ పథకంలో భాగంగా కూలీల నమోదుకు సంబంధించిన లక్ష్యాలను సాధించాలని, జలసిరి కింద ఫాంపాండ్లు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలను ప్రాధాన్యతగా నిర్మించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పి సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**-రోగుల ఫిర్యాదులతో స్పందన..**

**-విధుల్లో నిర్లక్ష్యంపై ఆగ్రహం, సమయపాలన పాటించాలని సిబ్బందికి ఆదేశం**



**ఎల్లారెడ్డి, నవంబర్ 6, (మహాప్రభ)**

ప్రజా సమస్యలను తన కలంతో వెలుగులోకి తెచ్చే పాత్రికేయుడు నీల రవి, రక్తదానం ద్వారా మానవతా సేవాభావాన్ని చాటుకున్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని నాలుగో వార్డు దేవునిపల్లికి చెందిన ఆయన శుక్రవారం స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు.

1990 నవంబర్ 2న అయోధ్య రామజన్మభూమి ఉద్యమంలో కరసేవ చేస్తూ పోలీసుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన రామ్‌కుమార్ కొఠారి, శరద్‌కుమార్ కొఠారి సోదరుల స్మారకార్థం హుతాత్మ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిలోని స్నేహ మల్టీ స్పెషాలిటీ చిల్డ్రన్స్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో నీల రవి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

**రక్తదానం ప్రాణదానంతో సమానం:**

ఈ సందర్భంగా నీల రవి మాట్లాడుతూ ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయాల్లో రక్తం ఎంతో అవసరమని పేర్కొన్నారు. తరచూ రక్తం అవసరమయ్యే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడటంలోనూ రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సకాలంలో రక్తం అందించడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న యువత అపోహలను వీడి, మానవతా దృక్పథంతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# రక్తదానంతో ప్రాణదాతగా నిలిచిన పాత్రికేయుడు నీల రవి

**-కొఠారి సోదరుల స్మారకార్థం హుతాత్మ దివస్..**

**-వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం**




**ఎల్లారెడ్డి, నవంబర్ 6, (మహాప్రభ)**

ప్రజా సమస్యలను తన కలంతో వెలుగులోకి తెచ్చే పాత్రికేయుడు నీల రవి, రక్తదానం ద్వారా మానవతా సేవాభావాన్ని చాటుకున్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని నాలుగో వార్డు దేవునిపల్లికి చెందిన ఆయన శుక్రవారం స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు.

1990 నవంబర్ 2న అయోధ్య రామజన్మభూమి ఉద్యమంలో కరసేవ చేస్తూ పోలీసుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన రామ్‌కుమార్ కొఠారి, శరద్‌కుమార్ కొఠారి సోదరుల స్మారకార్థం హుతాత్మ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిలోని స్నేహ మల్టీ స్పెషాలిటీ చిల్డ్రన్స్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో నీల రవి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

**రక్తదానం ప్రాణదానంతో సమానం:**

ఈ సందర్భంగా నీల రవి మాట్లాడుతూ ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయాల్లో రక్తం ఎంతో అవసరమని పేర్కొన్నారు. తరచూ రక్తం అవసరమయ్యే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడటంలోనూ రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సకాలంలో రక్తం అందించడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న యువత అపోహలను వీడి, మానవతా దృక్పథంతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# సమాజానికి ఫోటో, వీడియో గ్రాఫర్స్ సేవలు అభినందనీయం




**దేవరకొండ నవంబర్ 6( మహా ప్రభ)**

అనంతరం దేవరకొండ ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మన జీవితాల్లోని సంతోషకరమైన క్షణాలను, కుటుంబ వేడుకలను, సామాజిక కార్యక్రమాలను, చారిత్రక ఘట్టాలను భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా భద్రపరిచే గొప్ప బాధ్యతను వారు నిర్వహిస్తున్నారని కొనియాడారు.

ఒక సంఘటనను కేవలం చిత్రీకరించడమే కాకుండా, ఆ క్షణానికి సంబంధించిన భావోద్వేగాలను, వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో ఫోటో, వీడియో గ్రాఫర్ల కృషి అమూల్యమైనదని పేర్కొన్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాల నుంచి ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక ఉద్యమాలు, వార్తా సంఘటనల వరకు ప్రతి సందర్భంలోనూ వారి సేవలు అవసరమని తెలిపారు. వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, ఐకమత్యంతో సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు. ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి అసోసియేషన్ కృషి చేయాలని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని అదే విధంగా ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ లలో ఎవరైనా పేదవారు, ఇందిరమ్మ ఇళ్లకు అర్హత ఉన్నవారికి ప్రభుత్వం నుండి ఇళ్ళు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు, పున్న శైలజ, వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నర్సింహా, మారుపాకుల సురేష్ గౌడ్, హనుమంతు వెంకటేష్ గౌడ్, దొంతినేని వెంకటేశ్వరరావు, దొండేటి మల్లారెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, నేనావత్ గీత జైలాల్, కౌన్సిలర్లు, మండల సర్పంచులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాంరెడ్డి మృతి బాధాకరం

**దేవరకొండ మాజీశాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.**




**దేవరకొండ డివిజన్ నవంబర్ 6 (మహా ప్రభ)**

డిండి మండలంకందుకూరు గ్రామానికి చెందిన రాంరెడ్డి మృతి పట్లదేవరకొండమాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రసంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం కందుకూరు గ్రామంలో నిర్వహించిన రాంరెడ్డిదశదినకర్మకార్యక్రమంలో రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసిఘనంగానివాళులర్పించారు .అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, వారి ఆత్మకు శాంతిచేకూరాలనిభగవంతుడిని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులురాజీనేనివెంకటేశ్వర్రావు, టి వి ఎన్ రెడ్డి, సూరి, వెంగల్రావు,కొండలు తదితరులు పాల్గొన్నారు

# అజ్ఞాతవాసి దేవరకొండ పద్మశాలి బీద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేత




**దేవరకొండ నవంబర్ 6 ( మహాప్రభ )**

స్థానిక దేవరకొండ పెన్షనర్స్ సేవాసదనం నందు శుక్రవారం దేవరకొండ పద్మశాలి నేత అజ్ఞాతవాసి కార్యవర్గం సభ్యులు ముషిని వీరయ్య ద్వార 10 మంది పద్మశాలి బీద కుటుంబాలకు బియ్యం నిత్యావసర సరుకులు 8వ నెల అందజేసినారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, దాత ప్రతినిధి ముషిని వీరయ్య మాట్లాడుతూ అజ్ఞాతవాసి తన పేరును చెప్పుకోకుండా పేదలకు గత 8 నెలలనుండి లక్షరూపాయల ఆర్థిక సహాయం చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. వారికి భగవంతుడు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలు కలిగించాలని కోరినారు, సహాయం పొందిన వారు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం కార్యవర్గం, కార్యవర్గం సభ్యులు, సభ్యులు పాలుగొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే!!

**వనపర్తి నవంబర్ 6 మహా ప్రభ**




వనపర్తి పట్టణంలోని ఎస్ఎల్వీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చిన్నారి అద్వైత్ మొదటి జన్మదిన వేడుకలకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.బి ఈ సందర్భంగా చిన్నారి అద్వైత్‌ను ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించారు. చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షించారు. వనపర్తి పట్టణ నాలుగో వార్డు కౌన్సిలర్ శరవంద మనవడు అద్వైత్ మొదటి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు పిల్లల జీవితంలో ప్రత్యేకమైన ఇలాంటి రోజులను వేడుక చేసుకోవడం తల్లిదండ్రులకు పిల్లలపై ఉన్న ప్రేమాభిమానాలను చాటి చెబుతాయని పేర్కొన్నారు కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ పట్టణ అధ్యక్షులు కదిరె రాములు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యకు మహర్దశ..!!

**-కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు !!**

**-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి!!**

**-విద్యారంగ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత..!!**

**-విద్యాశాఖకు రూ.20 వేల కోట్ల కేటాయింపు!!**



**వనపర్తి నవంబర్ 6 (మహాప్రభ**
వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన 30వ యువజనోత్సవ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యాశాఖకు రూ.20 వేల కోట్లు కేటాయించడం ప్రభుత్వానికి విద్య పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా, అత్యాధునిక సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించాలన్నది ముఖ్యమంత్రి సంకల్పమని తెలిపారు. ముఖ్యమంత్రి మానసపుత్రికగా భావిస్తున్న టి పి ఎస్ పాఠశాలల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు సైతం నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు. విద్యలో ఆర్థిక అసమానతలు తొలగించి ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న విద్యా సంస్కరణలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, విద్యార్థులకు అందిస్తున్న ఇతర సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. యువత విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని, తమలోని ప్రతిభను వెలికితీసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. యువత సాధించే విజయాలే సమాజ అభివృద్ధికి పునాదులని పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి ఎస్ఎల్ఎన్ రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణలో పాల్గొన్న బీజేపీ నేత కొండ ప్రశాంత్ రెడ్డి

**-మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందదాయకం..**

**-వాల్మీకి మహర్షి ఆశయాలు చిరస్మరణీయం: కొండ ప్రశాంత్ రెడ్డి**



**మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ దేవరకద్ర నియోజకవర్గం నవంబర్ 6 మహాప్రభ**
మదనాపురం: దేవరకద్ర నియోజకవర్గంలోని మదనాపురం మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన వాల్మీకి మహర్షి నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బీజేపీ దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు దిక్సూచిగా నిలుస్తోందని పేర్కొన్నారు. మానవ విలువలు, ధర్మం, నీతి, న్యాయం వంటి ఉన్నత ఆదర్శాలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. అటువంటి మహనీయుడి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని అన్నారు. వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర, ఆయన బోధనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, మహనీయుల ఆశయాలను గౌరవిస్తూ వారి సందేశాలను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కొత్తపల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ ప్రజలకు, నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వాల్మీకి సంఘం నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలికి అభినందనలు



**హైదరాబాద్, (నవంబర్ 06) మహా ప్రభ**
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి పారిజాత నరసింహారెడ్డిని మియాపూర్ డివిజన్ నాయకులు యలమంచి ఉదయ్‌కిరణ్, ఆల్విన్ కాలనీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమెను శాలువా కప్పి, మొక్క అందజేసి సత్కరించారు. ఆమె నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలని, క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాష్పాక యాదగిరి, బాబ్జి, సాయి లోహిత్, శశి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి మహర్షి వాల్మీకి చిత్రపటం బహూకరణ!!



**వనపర్తి నవంబర్ 6 మహాప్రభ**
వనపర్తి: వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నివాసంలో శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు , ఎమ్మెల్యే కి శాలువాతో సత్కరించి,మహర్షి వాల్మీకి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ చిత్రపటంలో మహర్షి వాల్మీకి, శ్రీరాముడు, లక్ష్మణుడు తదితరులతో పాటు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తల్లిదండ్రుల చిత్రాలను పొందుపరచడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి చిత్రపటం ఎంతో అద్భుతంగా ఉందని, అందులో తన తల్లిదండ్రుల చిత్రాలను కూడా పొందుపరచడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఇంత చక్కటి చిత్రపటాన్ని అందించిన మండ్ల దేవన్న నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఏ సంతోష్ కుమార్, వాల్మీకి సంఘం నాయకులు, డి సురేష్ , వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**



**రామాయంపేట నవంబర్ 6 మహాప్రభ**
ఈరోజు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో గౌరవనీయులైన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
బాలాజీ ఫంక్షన్ హాల్ లో కల్యాణ లక్ష్మి చెక్కులు, స్మార్ట్ రేషన్ కార్డులు , అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అనంతరం గొల్లపర్తి పెద్దమ్మ ఆలయం వద్ద మరో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మొదటివాడలో మరో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గొల్లపర్తి గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్ గారి ఇందిరమ్మ ఇంటిని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గారు, వైస్ చైర్ పర్సన్ నవనీత గణేష్ గారు, కౌన్సిలర్లు బైరం స్వప్న కుమార్, గుగులోతు రవి, పుట్టి సందీప్, దేవుని రంజిత్, డాకి శ్యామల స్వామి, కో-ఆప్షన్ మెంబర్ చింతల రాధా, భవాని యాదగిరి, యాదగిరి గారు మరియు మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మండల నాయకులు, పట్టణ ప్రజలు, యువకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాల్తుమ్మెదలో రూ.14.48 కోట్లతో భారీ గోదాం నిర్మాణం

**-20 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో పనులకు ఎమ్మెల్యే మదన్‌మోహన్ భూమిపూజ..**

**-పంటలకు గిట్టుబాటు ధర వచ్చే వరకు నిల్వ చేసుకునే అవకాశం**



**ఎల్లారెడ్డి, నవంబర్ 6, (మహాప్రభ):**
నాగిరెడ్డిపేట మండలం మాల్తుమ్మెద గ్రామంలో రూ.14.48 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల భారీ గోదాం నిర్మాణ పనులకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలను సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు ఈ గోదాం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మార్కెట్‌లో పంటలకు గిట్టుబాటు ధర లభించే వరకు నిల్వ చేసుకునే అవకాశం ఉండటంతో రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ గోదాం అందుబాటులోకి వస్తే నాగిరెడ్డిపేట మండలంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత సమయంలో పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

## శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు యంసిపిఐ(యు) ధర్నా

**-మియాపూర్‌లో పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి**

**-మిగులు ప్రభుత్వ భూమిని ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలి**




**శేరిలింగంపల్లి, (నవంబర్ 06) మహా ప్రభ**
మియాపూర్ గ్రామం సర్వే నంబర్ 100లోని ముజఫర్ అహ్మద్ నగర్, స్టాలిన్ నగర్ బస్తీల్లో నివసిస్తున్న పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, సర్వే నంబర్లు 100, 101లోని మిగులు ప్రభుత్వ భూమిని ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని డిమాండ్ చేస్తూ యంసిపిఐ(యు) ఆధ్వర్యంలో గురువారం శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ మాట్లాడుతూ సర్వే నంబర్లు 100, 101లోని 550 ఎకరాల భూమిని విక్రయించాలని ప్రభుత్వం ప్రకటించడం ప్రజా అవసరాలకు ద్రోహమని విమర్శించారు. గత 30 సంవత్సరాలుగా నివసిస్తున్న పేదలకు 68 గజాల స్థలాల్లోని ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని, జీవోలు 505, 166, 58 కింద దరఖాస్తులు చేసినా గత ప్రభుత్వాలు కాలయాపన చేశాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వెంటనే పట్టాలు జారీ చేయాలని, భూమిని విక్రయిస్తే ప్రజా ఉద్యమాలతో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ భూమిని ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, డిగ్రీ కళాశాల, 200 పడకల ఆసుపత్రి, మినీ స్టేడియం, మార్కెట్ యార్డు వంటి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుంభం సుకన్య, తాండ్ర కళావతి, వి. తుకారాం నాయక్, పి. భాగ్యమ్మ, కర్ర దానయ్య, ఇస్లావత్ దశరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాలే నరసింహారెడ్డి 23వ వివాహ వార్షికోత్సవం ఘనంగా నిర్ణయించారు



**దేవరకొండ డివిజన్ నవంబర్ 6 (మహాప్రభ)**
దేవరకొండ లో పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి ఘనంగా23వ వివాహవార్షికోత్సవంచేసుకున్నారు. చీత్రియాల గ్రామ ప్రజలు వారికి ఘనంగా శు భాకాంక్షలు తెలిపారు గ్రామ ప్రజలురాముడు సీతమ్మ లాంటి చక్కనైన జంట మీరు నిండునూరేళ్ళు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ మా ఆరాధ్య దంపతులకుజాలేనరసింహారెడ్డిప్రేమలతరెడ్డివివాహా వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సీహెచ్‌సీలో గైనకాలజిస్ట్ సేవలు ప్రారంభం




**రామాయంపేట, నవంబర్ 6 మహాప్రభ**
రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గైనకాలజిస్ట్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వం నూతనంగా వైద్యులను మంజూరు చేయడంతో గైనకాలజిస్ట్‌తో పాటు అనస్థీషియా, చిన్నపిల్లల వైద్యులు, జనరల్ సర్జన్‌లను నియమించారు. అలాగే డెంటిస్ట్ డాక్టర్ కూడా అందుబాటులోకి రావడంతో దీంతో ఆసుపత్రిలో పూర్తిస్థాయి బృందం అందుబాటులోకి వచ్చిందని అధికారులు తెలిపారు. త్వరలోనే ఆసుపత్రిలో ప్రసవ సేవలు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

## భవిత కాలేజీలో గెట్ టుగెదర్ ఘనంగా జరిగింది



**దేవరకొండ నవంబర్ 6 (మహాప్రభ )**
దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డులో గల వైష్ణవి ఫంక్షన్ హాల్ లో భవిత కాలేజీ విద్యార్థులు గెట్ టుగెదర్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరినొకరు ప్రేమతో పలకరించుకుంటూ పసందైన దుస్తులు కలిగి వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు మరియు డ్యాన్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లేష్ గౌడ్. మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని నాయకులుగా ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, డాక్టర్లుగా, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులుగా, అభివృద్ధి చెంది శాస్త్ర సాంకేతిక వైద్య విజ్ఞాన రంగాలలో అభివృద్ధి చెంది కాలేజీకి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో గిరి. దేవేందర్. రామకృష్ణ. రాంబాబు. రమేష్.ఇంటర్ డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందించారు.

## రామాయంపేట 7వ వార్డు గుల్పర్తిలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం




**రామాయంపేట నవంబర్ 6 మహాప్రభ**

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు గుల్పర్తి లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కమ్మరి కీర్తన-వెంకట్ దంపతుల నూతన గృహాన్ని గౌరవనీయులైన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గారికి, మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గారికి, వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత గణేష్ గారికి, మున్సిపల్ కౌన్సిలర్లకు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## సైబర్ క్రైమ్ డీఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన రమేష్.

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ**




**మెదక్ జిల్లా -06నవంబర్ (మహాప్రభ ).**

కరీంనగర్ జిల్లా నుంచి బదిలీపై వచ్చిన రమేష్ మెదక్ జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

ఇప్పటివరకు మెదక్ జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీగా విధులు నిర్వహించిన సుభాష్ చంద్రబోస్ కరీంనగర్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రమేష్ నూతన బాధ్యతలు చేపట్టారు.

## ప్రజలకు నీడనివ్వాల్సిన కెసిఆర్ డబుల్ బెడ్‌రూంలు.. కొద్దికాలానికే శిథిలావస్థ!

**-పెద్దవంగర మండలవ్యాప్తంగా ఇదే దుస్థితి.. నాణ్యతలేని నిర్మాణాలతో కూలేందుకు సిద్ధంగా భవనాలు!**

**-గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.. పెచ్చులూడుతున్న గోడలు.. పగిలిన కిటికీల అద్దాలు!**



**పెద్దవంగర అక్టోబర్ 06 (మహాప్రభ)**

పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు పెద్దవంగర మండలంలో పలుచోట్ల శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ప్రజలకు ఎన్నో ఏళ్లపాటు నీడనివ్వాల్సిన ప్రభుత్వ గృహాలు నిర్మాణం పూర్తయిన కొద్దికాలానికే దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది. మండలవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొనడం గమనార్హం. భవనాల గోడలకు పెద్దపెద్ద పగుళ్లు ఏర్పడి, సిమెంట్ పెచ్చులూడిపోతున్నాయి. పైకప్పులు, గోడలు దెబ్బతింటున్నాయి. కిటికీల అద్దాలు పగిలిపోయి, ఇనుప చట్రాలు తుప్పుపట్టి నిరుపయోగంగా మారుతున్నాయి. భవనాల చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు పెరిగి పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. కొన్ని భవనాల పరిస్థితి చూస్తుంటే అవి ఎప్పుడు కూలిపోతాయోనన్న ఆందోళన కలుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఈ నిర్మాణాల్లో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే భవనాలు తక్కువ కాలంలోనే దెబ్బతింటున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు శాశ్వత నివాసం కల్పించాల్సిన ఇళ్లు నాణ్యతలేని నిర్మాణాలకు నిదర్శనంగా మిగిలిపోవడం బాధాకరం. కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించినప్పటికీ భవనాలు ఎక్కువకాలం మన్నికగా ఉండకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**పాపన్నపేట, నవంబర్ 6 ( మహా ప్రభ**

తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని పాపన్నపేట సర్పంచ్ పావని గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను పాపన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. సంక్షేమ పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాయిమ్,జీపీవో కిష్టయ్య,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్,నాయకులు టప్ప రాములు,రేషన్ డీలర్లు,వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## పోచారం అభివృద్ధికి రూ.8 కోట్లతో పాటు పలు నిధులు

**-మహిళా సంఘ భవనానికి రూ.10 లక్షలు, పాఠశాల తరగతి గదులకు రూ.13.55 లక్షలు..**

**-రైతుల భూ సమస్యల పరిష్కారానికి రీ-సర్వే హామీ**



**ఎల్లారెడ్డి, నవంబర్ 6, (మహాప్రభ)**

నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారు. శుక్రవారం గ్రామంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు రైతుల భూ సమస్యలపై అధికారులతో సమీక్షించారు.

గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. నూతన తరగతి గదుల నిర్మాణానికి రూ.13.55 లక్షలు మంజూరైన నేపథ్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. నిధుల మంజూరుపై వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

**రైతుల భూ సమస్యల పరిష్కారానికి రీ-సర్వే:**

గ్రామంలోని సర్వే నంబర్ 268కు సంబంధించిన రైతులతో ఎమ్మెల్యే సమావేశమై వారి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో భూముల రీ-సర్వే నిర్వహించి, సమస్యలను రాబోయే నెలల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండల సర్వేయర్, తహసీల్దార్, ఎంపీడీవోల నుంచి పూర్తి నివేదిక తీసుకున్న అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. అర్హులైన రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.

**గ్రామ అభివృద్ధికి చేపట్టిన పనులు:**

ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పోచారం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మదన్‌మోహన్ తెలిపారు. గ్రామంలో సుమారు రూ.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, ప్రాజెక్టు వద్ద రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధుల కేటాయింపు జరిగినట్లు పేర్కొన్నారు. పోచారం ప్రాజెక్టు అభివృద్ధి, గెస్ట్‌హౌస్ నిర్మాణం తదితర పనులకు సుమారు రూ.8 కోట్ల నిధులు మంజూరయ్యాయని, గ్రామానికి 36 ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేసినట్లు వివరించారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ పోచారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## కె. వి. కె తునికి సైంటిస్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్పంచ్ రైతులతో సమావేశం




**శివ్వంపేట నవంబర్ 06(మహాప్రభ )**

మెదక్ జిల్లా. శివ్వంపేట మండల కేంద్రంలోని

కృషి విజ్ఞాన కేంద్రం తునికి సైంటిస్ట్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీలో అగ్రికల్చర్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ యొక్క ప్రాజెక్ట్ అయినటువంటి రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాంలో భాగంగా శివంపేట లో ఈ యొక్క ప్రాజెక్టులో భాగంగా ఈ విద్యార్థినిలు నాలుగు నెలలుగా శివంపేట గ్రామంలోనే ఉండి వివిధ పంటలలో రైతులు పండించే పంటల సాగు విధానాలు, చీడపీడలు, వాటి యొక్క యాజమాన్య పద్ధతులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరియు రైతుల అనుభవాల గురించి తెలుసుకోవడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ రోజు విద్యార్థినకు కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్ , రైతులు నర్సింలు, లక్ష్మీ నరసయ్య, శ్రీనివాస్ , నారాయణ, 17 మంది వ్యవసాయ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## శివంపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం!


**పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి!!**



**శివ్వంపేట నవంబర్ 06(మహాప్రభ )**

శివంపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, డైరెక్టర్లు, శివంపేట గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, గూడూరు గ్రామ సర్పంచ్ బ్యాగరి నర్సయ్య కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించే సమయంలో దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతుల కష్టానికి తగిన గుర్తింపు లభించేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించుకోవాలని, మధ్యవర్తులను ఆశ్రయించి నష్టపోవద్దని విజ్ఞప్తి చేశారు. రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ధాన్యం విక్రయానికి సౌకర్యం కలుగుతుందని తెలిపారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని కొనుగోలు కేంద్రానికి సహకరించాలని కోరారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, శివంపేట గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, గూడూరు గ్రామ సర్పంచ్ బ్యాగరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ డిప్యూటీ కలెక్టర్ గా బత్తుల వనజరాణి బాధ్యతలు చేపట్టారు



**దేవరకొండ నవంబర్ 6( మహాప్రభ)**

దేవరకొండ శుక్రవారం దేవరకొండ డిప్యూటీ కలెక్టర్ హోదాలో బత్తుల వనజరాణి బాధ్యతలు చేపట్టారు.కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. దేవరకొండ సబ్ కలెక్టర్ గా కారోలిన్ చింగిటియాన్ మావి అస్సాం – మేఘాలయ కు బదిలీ అయ్యారు

## ముద్దాపూర్‌లో భూముల డిజిటల్ రీసర్వే పనులను పరిశీలించిన మెదక్ ఆర్డీఓ రమాదేవి



**పాపన్నపేట నవంబర్06( మహా ప్రభ)**

మండల పరిధిలోని ముద్దాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల డిజిటల్ రీసర్వే పనులను మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) రమాదేవి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శుక్రవారం గ్రామాన్ని సందర్శించిన ఆమె, రీసర్వే పనులు జరుగుతున్న తీరును దగ్గరుండి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ రమాదేవి మాట్లాడుతూ.. ముద్దాపూర్ గ్రామ పరిధిలోని మొత్తం 405 ఎకరాల సాగు భూమికి సంబంధించి, 188 మంది రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూర్చేలా ఈ డిజిటల్ రీసర్వే పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 189 ఎకరాల భూమికి సంబంధించిన రీసర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని ఆమె వివరించారు. అనంతరం, ఇప్పటికే పూర్తయిన రీసర్వే రికార్డులను, డిజిటల్ మ్యాపులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మిగిలిన భూముల రీసర్వే పనులను కూడా ఎలాంటి పొరపాట్లకు గానీ, భవిష్యత్తులో భూ వివాదాలకు గానీ తావులేకుండా అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా, త్వరితగతిన ఈ ప్రక్రియను ముగించాలని సర్వే, రెవెన్యూ అధికారులను ఆర్డీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, ఎమర్వో సతీష్ కుమార్ , ఆర్ ఐ, శరత్ సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఆకుల లక్ష్మినారాయణకు జాజాల సురేందర్ నివాళి

**-పోతాయిపల్లిలో మృతుడి కుటుంబానికి పరామర్శ..**

**-ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే**



**ఎల్లారెడ్డి, నవంబర్ 6, (మహాప్రభ):**

లింగంపేట మండలం పోతాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, స్థానిక డైరెక్టర్ ఆకుల లక్ష్మినారాయణ ఆరు రోజుల క్రితం మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనపై ఎల్లారెడ్డి బీజేపీ కార్యాచరణ

**-ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ ఆరోపణలు అవాస్తవమన్న నాయకులు..**

**-మృతులు, రెండుచోట్ల ఓట్లు ఉన్నవారి పేర్ల తొలగింపునకే చర్యలన్న బీజేపీ నాయకులు**



**ఎల్లారెడ్డి, నవంబర్ 6, (మహాప్రభ):**
ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు ఎల్లారెడ్డి బీజేపీ కార్యాలయంలో మండల, పట్టణ కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఎల్లారెడ్డి మండల ఎస్ఐఆర్ ఇన్‌చార్జి పాటిమీది గంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు. మృతి చెందిన ఓటర్లు, రెండు చోట్ల ఓట్లు కలిగిన వారి పేర్లను మాత్రమే నిబంధనల ప్రకారం ఓటరు జాబితా నుంచి తొలగించినట్లు తెలిపారు. ఓటరు జాబితా ప్రక్షాళన పారదర్శకంగా జరిగేలా పార్టీ శ్రేణులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి బాలకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతుగంటి సాయిలు పాల్గొన్నారు. నూతనంగా జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సతీష్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన సుజాతను నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాజేష్, ఉపాధ్యక్షుడు కాశీనాథ్, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓలేపు రమేష్, మండల ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, బద్దుల రాములు, వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు బాలరాజు, సత్యం, వడ్ల సాయిలు, గజానంద్, పులి రమేష్, బంజపల్లి శివ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయం

**దోపిడీ, అన్యాయాలపై సమరమే విప్లవ యోధులకు నిజమైన నివాళి**



**మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ దేవరకద్ర నియోజకవర్గం నవంబర్ 6 మహాప్రభ**
దేవరకద్ర: కమ్యూనిస్టు విప్లవోద్యమంలో ప్రజల హక్కుల కోసం, సమసమాజ స్థాపన లక్ష్యంగా ప్రాణాలర్పించిన అమర వీరులకు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో విప్లవాంజలి ఘటించారు. దేవరకద్రలో నిర్వహించిన జిల్లా స్థాయి సభకు డివిజన్ కార్యదర్శి సి. వెంకటేష్ అధ్యక్షత వహించారు.
సభలో ముఖ్య వక్తలుగా పాల్గొన్న సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. కృష్ణన్న, ఉమ్మడి జిల్లా కార్యదర్శి సీహెచ్. రామచందర్, జిల్లా కమిటీ సభ్యులు సాంబశివుడు, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు దేవదానం, ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్షుడు పి. కొండారెడ్డి తదితరులు ప్రసంగించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తన కోసం తాను బతికే జీవితం సాధారణమైనదని, సమాజం కోసం, ఉన్నత ఆశయాల కోసం, తోటి మనుషుల విముక్తి కోసం జీవించేవారే మహోన్నతులని పేర్కొన్నారు. దోపిడీ, అన్యాయం, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ సోషలిస్టు సమాజ స్థాపన కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ యోధుల ఆశయాలు చిరస్మరణీయమని అన్నారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదరికం, నిరుద్యోగం, కార్మికుల సమస్యలు, రైతాంగ సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చాయని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పాలకులను నిలదీస్తూ, హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా, వారు కలలుగన్న సమానత్వ సమాజ నిర్మాణం కోసం నిరంతరం పోరాడటమే వారికి అందించే నిజమైన నివాళి అని నాయకులు స్పష్టం చేశారు.

# తూప్రాన్ మున్సిపాలిటీలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్.



**తూప్రాన్ నవంబర్ 6,(మహా ప్రభ)**
తూప్రాన్ మున్సిపాలిటీలో పరిశుభ్రతే లక్షంగా పట్టణంలో వున్న రోడ్లన్ని పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యం తో స్వీపింగ్ మిషన్ కొనుగోలు చేసి ఈ రోజు ప్రారంభిశేచి దిగ్విజయంగా ట్రయల్ రన్ చేసి ప్రజలందరి ముందు మిషన్ పనితీరును పరిశీలించినారు. మరియు ఒకటవ వార్డు ప్రజలందరి అవసరాలను దృష్టిలో వుంచుకొని హైమస్ట్ లైట్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మతి బొంది రజిని రవీందర్ గౌడ్ , కమిషనర్ రమేష్ కుమార్ ,ఈ కార్యక్రమం లో తొలి మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, కౌన్సిలర్లు బొడ్డు రాధా కుమారి శ్రీనివాస్ ,చందా అశోక్ ,మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుకన్య సమృద్ధి యోజన నమోదును నవంబర్ నెలలోగా పూర్తి చేయాలి

**-- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



**మెదక్ జిల్లా -06నవంబర్ (మహాప్రభ )**
ఆడపిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు వారి ఉన్నత విద్య, భవిష్యత్తు అవసరాలకు ఆర్థికంగా తోడ్పడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లిసుకన్య సమృద్ధి యోజన పథకం కింద అర్హులైన బాలికలందరికీ ఖాతాలు ప్రారంభించేలా నవంబర్ నెలలో ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సుకన్య సమృద్ధి యోజన అమలుపై అన్ని సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించరూ.
ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,, జిల్లాలో అర్హులైన ప్రతి ఆడపిల్లకు సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రయోజనం అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నవంబర్ నెలలోగా అర్హులైన బాలికలందరికీ సుకన్య సమృద్ధి ఖాతాల నమోదు ప్రక్రియను విస్తృత స్థాయిలో చేపట్టి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో ఎల్లయ్య,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గణేశ్వర్, మున్సిపల్ కమిషనర్ నవీన్ విద్యాశాఖ అధికారి రాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, ఆర్డీవో రమాదేవి, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం భవన నిర్మాణం కు రూ.5 కోట్లు మంజూరు పట్ల హర్షం



**మెదక్ జిల్లా. 06నవంబర్(మహాప్రభ** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం భవనం నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు మంజూరు పట్ల రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘానికి 2018 సంవత్సరంలో కోకాపేటలో 2.5 ఎకరాల భూమిని కేటాయించారనీ,
గత ప్రభుత్వం భవన నిర్మాణానికి నిధులు కేటాయించలేదన్నారు. 8 సంవత్సరాలు తాత్సారం జరిగిందనీ,ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణానికి రూ.5 కోట్ల రూపాయలు కేటాయించిన జి.ఓ ను బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేశారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. దీనితోపాటు, కోకాపేటలోని రెండున్నర ఎకరాల భూమిని పరిశీలించి,ఆ భూమిలో భవన నిర్మాణం తక్షణమే జరిగేలా,అవసరమైన నిధులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.
ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు వల్లకాటి రాజకుమార్,అప్పం శ్రీనివాస్,గంజి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేకల జయరాములు,రాజకీయ విభాగం అధ్యక్షులు గుంటి నాగేష్,రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల లక్ష్మణ్,గ్రేటర్ యూత్ అధ్యక్షులు ఆడెపు సతీష్,కమిటీ సభ్యులు గుండురమేష్,పోల నవీన్ కుమార్,చిలివేరి వీరేశం, మినిగంటి రమేష్, శ్రీనివాస్ హాజరైయ్యారు. పద్మశాలి సంఘం భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెదక్ నియోజకవర్గ పరిధిలోని చిన్నశంకరంపేట,పాపన్నపేట మండలాల పద్మశాలి సంఘం నాయకులు ఓక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగడ్డ కిష్టయ్య,చిన్నశంకరం పేట మండల వికలాంగుల సంక్షేమ సంఘం కన్వీనర్ చిప్ప క్రిష్ణ,మండల అధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్,నాయకులు శివకుమార్,శంకరయ్య, బాల్ రాజ్, పట్టణ అధ్యక్షుడు ఉడుత శ్రీమన్నారాయణ,పాపన్నపేట మండలచేనేత సహకార సంఘం అధ్యక్షుడు కొడపాక విట్టల్,ఉపాధ్యక్షులు పల్లె సంగమేశ్వర,మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు వళ్ళందేశి శ్రీనివాస్,పోల శ్రీనివాస్, తదితరులు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

# బచ్చురాజ్‌పల్లిలో రైతు కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నిజాంపేట, నవంబర్ 6 (మహాప్రభ):**
మెదక్ జిల్లా నిజాంపేట మండలం బచ్చురాజ్‌పల్లి గ్రామంలో పీఏసీఎస్ (గ్రూజూ) సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు పంట ఉత్పత్తుల విక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం ద్వారా సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు జైపాల్ నాయక్, సుంచు స్వామి, తొత్తోళ్ల మల్లేశం, సొసైటీ డైరెక్టర్ రామావత్ నరేందర్, సొసైటీ అధికారులు, నిర్వాహకులు వికాస్,వివిధ పార్టీల నాయకులు,గ్రామ సీనియర్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం..

**-ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో ఎమ్మెల్యే మదన్‌మోహన్**
**-నాగిరెడ్డిపేట మండలంలోని మూడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం**
**-మాటూర్‌లో ప్రత్యేక రేషన్ షాపు ప్రారంభం**



ఎల్లారెడ్డి, నవంబర్ 6, (మహాప్రభ): ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారమవుతోందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ అన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేట, చినూర్, మాటూర్ గ్రామాల్లో లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకున్న ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో ఆయన పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గోపాల్‌పేటలో గూడ స్వప్న--కిషన్, చాకలి శైలూ--శకుంతల కుటుంబాలు, చినూర్‌లో మంగవ్వ--గోపాల్ కుటుంబం, మాటూర్‌లో బెస్త శ్యామల, రాయిపల్లి పద్మ కుటుంబాలు నూతన గృహాల్లోకి ప్రవేశించాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. మరోవైపు, మాటూర్ గ్రామస్థులు రేషన్ సరుకుల కోసం మసానిపల్లికి వెళ్లాల్సి వస్తున్న ఇబ్బందిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన చొరవతో గ్రామంలోనే ప్రత్యేక రేషన్ షాపు ఏర్పాటు చేశారు. దీంతో స్థానిక ప్రజలకు రేషన్ సరుకుల పంపిణీ సులభతరం కానుంది.

# దారులన్నీ ధాన్యమే.. ప్రయాణికులకు ప్రమాదమే!!



**శివ్వంపేట నవంబర్ 05(మహాప్రభ )**
శివ్వంపేట మండలంలోని పలు గ్రామాల ప్రధాన రహదారులపై ధాన్యం ఆరబోస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట కోతల అనంతరం ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు కొందరు రైతులు రహదారులనే ఉపయోగిస్తుండటంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళల్లో ధాన్యం కుప్పలను గుర్తించలేక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నగొట్టిముక్కుల నుంచి చెన్నాపూర్, పెద్దగొట్టిముక్క, గోమారం, సికింద్లాపూర్, రహమత్‌పూర్, లచ్చిరెడ్డిగూడెం, నవాబుపేట, ఊసిరికపల్లి నుంచి పాంబండ, పోతులబొగుడ, లింగోజిగూడ నుంచి రూప్లాతండా, అల్లీపూర్ వెళ్లే రహదారులపై ధాన్యం ఆరబెడుతున్నట్లు తెలుస్తోంది. గతంలోనూ ధాన్యం కుప్పల కారణంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురైన ఘటనలు చోటుచేసుకున్నాయని కథనంలో పేర్కొన్నారు. పోలీసు శాఖ రహదారులపై ధాన్యం ఆరబెట్టవద్దని సూచిస్తున్నప్పటికీ పరిస్థితిలో మార్పు రావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రైతులకు ధాన్యం ఆరబెట్టుకునేందుకు సరైన కల్లాలు అందుబాటులో లేకపోవడం కూడా సమస్యకు ఒక కారణంగా కనిపిస్తోంది. అధికారులు గ్రామాల వారీగా పర్యవేక్షణ చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని, రహదారులపై ధాన్యం ఆరబెట్టకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. రైతుల పంటకు ఇబ్బంది కలగకుండా, వాహనదారుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని శివంపేట మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దేవరకద్ర పీఏసీఎస్ చైర్మన్‌గా కొత్త అరవింద్ కుమార్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**-జీఎంఆర్ నమ్మకానికి ప్రతిరూపంగా అరవింద్ కుమార్ రెడ్డి.. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్ష**




**మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ దేవరకద్ర నియోజకవర్గం నవంబర్ 6 మహాప్రభ**
దేవరకద్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా సీనియర్ నాయకులు కొత్త అరవింద్ కుమార్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రజాసేవ పట్ల నిబద్ధత, నాయకత్వ లక్షణాలు కలిగిన అరవింద్ కుమార్ రెడ్డికి ఈ బాధ్యత దక్కడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఆయన అనుభవం, సేవా దృక్పథాన్ని గుర్తించి ఈ అవకాశం కల్పించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) కు మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే జీఎంఆర్ నమ్మకాన్ని నిలబెడుతూ, పీఏసీఎస్ పరిధిలోని రైతుల సమస్యల పరిష్కారానికి, వ్యవసాయ సహకార రంగం అభివృద్ధికి అరవింద్ కుమార్ రెడ్డి కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, తన అనుభవంతో సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.
కొత్త బాధ్యతల్లో అరవింద్ కుమార్ రెడ్డి మరిన్ని విజయాలు సాధిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# చూపులతో కట్టిపడేస్తున్న శ్రీముఖి..

## అందమైన లుక్‌తో అభిమానులకు కనువిందు!

హైదరాబాద్

బుల్లితెరపై తనదైన మాటతీరు, చలాకీతనం, యాంకరింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీముఖి.. అందంతోనూ అభిమానులను ఆకట్టుకుంటోంది. టెలివిజన్ కార్యక్రమాలతో ప్రేక్షకులకు చేరువైన ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలోనూ ఎంతో చురుగ్గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను అభిమానులతో పంచుకుంటూ సందడి చేస్తుంటుంది. తాజాగా ఆమె పంచుకున్న ఫొటోలు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ ఫొటోల్లో శ్రీముఖి లేత ఆకుపచ్చ రంగు డిజైనర్ దుస్తుల్లో మెరిసిపోయింది. సంప్రదాయ శైలికి ఆధునికతను జోడించిన ఈ ప్రత్యేకమైన డ్రెస్ ఆమె అందాన్ని మరింత ఇనుమడింపజేస్తోంది. దుస్తులపై చేసిన అందమైన ఎంబ్రాయిడరీ వర్క్, మెరుపులతో కూడిన డిజైన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా నడుము భాగంలో రూపొందించిన ప్రత్యేకమైన డిజైన్ డ్రెస్‌కు మరింత అందాన్ని తీసుకొచ్చింది. దీనికి తోడు మెడలో ధరించిన బంగారు రంగు చోకర్ నెక్లెస్ ఆమె లుక్‌ను మరింత ప్రత్యేకంగా మార్చింది. చక్కగా అలంకరించుకున్న జుట్టు, ఆకట్టుకునే మేకప్, అందమైన ఆభరణాలతో శ్రీముఖి ఎంతో స్టైలిష్‌గా కనిపించింది. కెమెరా వైపు కాకుండా పక్కకు చూస్తూ ఇచ్చిన పోజులు ఫొటోలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి. ముఖ్యంగా ఆమె చూపులు, ముఖంలో కనిపిస్తున్న చిరునవ్వు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. పసుపు రంగు నేపథ్యంపై ఆకుపచ్చ దుస్తుల్లో ఆమె కనిపించిన తీరు ఫొటోలకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. యాంకర్‌గా, నటిగా తన ప్రతిభను చాటుకుంటూనే ఫ్యాషన్ విషయంలోనూ శ్రీముఖి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంటుంది. సందర్భానికి తగిన దుస్తులను ఎంచుకుంటూ విభిన్నమైన లుక్స్‌తో అభిమానులను అలరిస్తుంది. ఈసారి సంప్రదాయ దుస్తుల్లో కనిపిస్తూ తన అందం, అభినయంతో మరోసారి ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆమె తాజా ఫొటోలు సోషల్ మీడియాలో అభిమానులను అలరిస్తున్నాయి.



# ట్రెండింగ్‌లో 'రామాయణం' మండోదరి..

## రాణి గెటప్‌లో అదరగొట్టిన కాజల్ అగర్వాల్!



టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ భారీ పౌరాణిక చిత్రం 'రామాయణం'తో బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారు. నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో ఆమె రావణాసురుడి భార్య మండోదరి పాత్రలో నటించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఇక సినిమా విడుదలైనప్పటి నుంచి సోషల్ మీడియాలో కాజల్ అందం, అభినయం గురించిన చర్చలే ప్రధానంగా ట్రెండింగ్‌లో నిలిచాయి.పెళ్లి మరియు సెకండ్ ఇన్నింగ్స్ తర్వాత కూడా కాజల్ తన గ్లామర్ ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు. రాణి మండోదరి పాత్రలో ఆమె రాజసం ఉట్టిపడేలా కనిపిస్తూ, వెండితెరపై ఒక ప్రత్యేకమైన ముద్ర వేశారు. అప్పట్లో 'మగధీర' చిత్రంలో యువరాణిగా ప్రేక్షకులను అలరించిన కాజల్, ఈ పౌరాణిక చిత్రంలో మరింత పరిపక్వతతో కూడిన నటనను ప్రదర్శించి ప్రశంసలు అందుకుంటున్నారు. కాజల్ స్క్రీన్ ప్రజెన్స్ మరియు ఆమె పాత్ర ప్రాధాన్యతపై సినిమా విడుదల తర్వాత పెద్ద ఎత్తున చర్చ జరిగింది. కమర్షియల్ హంగులకు అతీతంగా, పౌరాణిక నేపథ్యంలో కథా గమనాన్ని ప్రభావితం చేసే అత్యంత కీలకమైన పాత్రలో ఆమె ఒదిగిపోయిన తీరు అందరినీ ఆకట్టుకుంది.

# బాక్సాఫీస్ వద్ద 'రామాయణ' సెన్సేషన్..

## -24 గంటల్లోనే 10 లక్షలకు పైగా టికెట్ల అమ్మకాలు!



బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో, టాలీవుడ్ హీరోయిన్ సాయి పల్లవి సీతగా నటించిన భారీ చిత్రం 'రామాయణ' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. ప్రముఖ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కించిన ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంపై విడుదలకు ముందే భారీ అంచనాలు నెలకొన్నాయి. భారతీయ ఇతిహాసం రామాయణం ఆధారంగా అత్యంత భారీ స్థాయిలో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చిన తర్వాత మంచి రెస్పాన్స్ సొంతం చేసుకుంది. విడుదల తర్వాత సినిమాకు వస్తున్న ప్రేక్షకుల ఆదరణ బుకింగ్స్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ప్రముఖ టికెట్ బుకింగ్ వేదిక బుక్‌మైషోలో గత 24 గంటల్లోనే ఏకంగా 10 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు తెలుస్తోంది.ఒక్క రోజులో ఈ స్థాయిలో టికెట్లు అమ్ముడవడం సినిమాకు లభిస్తున్న ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రారంభంలోనే ఈ స్థాయి స్పందన రావడంతో చిత్ర బృందం కూడా సంతోషం వ్యక్తం చేసే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా సినిమా విడుదలైన తర్వాత ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన బుకింగ్స్ మరింత పెరగడానికి కారణమైంది. కథనం, విజువల్స్, నటీనటుల అభినయం వంటి అంశాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో థియేటర్ల వైపు ప్రేక్షకులు క్యూ కడుతున్నారు. ఇక ఈ వారాంతంలో సెలవుల ప్రభావంతో టికెట్ల అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో తొలి వారాంతంలో ఈ సినిమా ఎలాంటి వసూళ్లను నమోదు చేస్తుందనే ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది.ఈ సినిమాలో రణబీర్ కపూర్ శ్రీరాముడి పాత్రలో కనిపిస్తుండగా, సాయి పల్లవి సీత పాత్రలో నటించారు. కన్నడ స్టార్ హీరో యష్ రావణుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ ముగ్గురు ప్రముఖ నటీనటుల కలయిక సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ముఖ్యంగా యష్ ప్రతినాయకుడిగా కనిపించనుండటంతో ఆయన పాత్రపై అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. మరోవైపు ఈ చిత్రానికి సంగీతం అందించేందుకు ఏఆర్ రెహమాన్, హాన్స్ జిమ్మర్ వంటి అంతర్జాతీయ స్థాయి సంగీత దర్శకులు కలిసి పనిచేశారు. భారీ నిర్మాణ విలువలతో నమిత్ మల్హోత్రా ఈ చిత్రాన్ని నిర్మించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రామాయణ గాథను వెండితెరపై ఆవిష్కరించేందుకు చిత్ర బృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది.

# కజకిస్థాన్‌లో భారీ యాక్షన్



అగ్ర కథానాయకుడు వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో హిట్ మిషన్ అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న మల్టీస్టారర్ 'జనవరి 12 విడుదల'. 'బావ బామ్మర్ది సౌజన్యంతో' అనే ఉపశీర్షికతో రూపొందుతున్న ఈ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో కీర్తి సురేశ్, కృతి శెట్టి కథానాయికలు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. తాజాగా కజకిస్థాన్‌లో కొత్త షెడ్యూల్‌ని మేకర్స్ స్టార్ట్ చేశారు. స్టంట్ కొరియోగ్రాఫర్ రియల్ సతీశ్ పర్యవేక్షణలో గురువారం ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌లో వెంకటేశ్, కల్యాణ్‌రామ్ పాల్గొన్నారు.కజకిస్థాన్ ప్రకృతి నేపథ్యంలో ఈ యాక్షన్ ఎపిసోడ్‌ని భారీస్థాయిలో రూపొందించారు. అలాగే ఈ షెడ్యూల్‌లోనే హీరోలిద్దరిపై రెండు ప్రధాన సన్నివేశాలను, శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో ఒక పాటను కూడా చిత్రీకరించనున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన వర్కింగ్ స్టిల్‌లో కజకిస్థాన్ పర్వతాల నేపథ్యంలో ఉత్సాహంగా కనిపిస్తున్న వెంకటేశ్, కల్యాణ్‌రామ్, డైరెక్టర్ అనిల్ రావిపూడిలను చూడొచ్చు. సంక్రాతి కానుకగా జనవరి 12న విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్.

# బాలయ్య 'దాదా'లో క్రేజీ ఐటెం సాంగ్!

## బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో 'దాదా'




నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'దాదా' సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. 'వీరసింహారెడ్డి' తర్వాత దర్శకుడు గోపీచంద్ మలినేని, బాలయ్య కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రానికి ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఇందులో ఓ ప్రత్యేక ఐటెం సాంగ్ ఉండబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. బాలయ్య మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా థమన్ అదిరిపోయే బీట్స్ సిద్ధం చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ పాటలో బాలకృష్ణతో కలిసి స్టెప్పులేసే హీరోయిన్ ఎవరనే దానిపై ఆసక్తి నెలకొంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వృద్ధి సినిమాస్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 24న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# ఆయన డాన్స్ స్పీడ్ చూస్తే మతిపోతుంది



తెలుగు సినిమా పరిశ్రమలో "సీత" వంటి బలమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి అంజలి, 2016లో విడుదలైన అల్లు అర్జున్ చిత్రం "సరైనోడు"లోని ఐటెం సాంగ్‌లో కనిపించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. తనను ఆ క్యారెక్టర్‌లో చూసిన వారు "అంజలినేనా?" అని కళ్లు నలుముకుని చూశారని ఆమె తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. ఈ ఐటెం సాంగ్‌ను ఒప్పుకోవడానికి గల కారణాలను, షూటింగ్ అనుభవాలను, అల్లు అర్జున్‌తో కలిసి పనిచేసిన తీరును అంజలి ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.సాధారణంగా నటిగా ఒక ఇమేజ్ ఉన్నప్పుడు ఐటెం సాంగ్స్ చేయడానికి చాలా ఆలోచిస్తారు. అయితే అంజలి ఈ పాటను ఒప్పుకోవడానికి వెనుక పెద్దగా ప్రణాళికలేమీ లేవని స్పష్టం చేశారు. "నాకు సడన్‌గా నచ్చింది చేయాలనిపించింది. పాట చాలా బాగా నచ్చింది. సరదాగా ఉంటుంది కదా, ఒకసారి ప్రయత్నిద్దాం అనిపించింది" అని ఆమె వెల్లడించారు. అదృష్టవశాత్తు ఆ పాట పెద్ద హిట్ అవ్వడంతో ఆమె నిర్ణయం సరైనదని రుజువైంది.ఈ పాట కోసం అంజలి ఎంత కష్టపడ్డారో ఆమె మాటల్లోనే తెలిసింది. "ఆ సాంగ్‌కి నేను యాక్చువల్‌గా చాలా హార్డ్‌వర్క్ చేశాను. ఎందుకంటే, అప్పుడు నాకు ఆ సాంగ్, బాలకృష్ణ గారితో చేసిన డిక్టేటర్ ఇంటర్వెల్ బ్లాక్ కలిపి సైమల్టేనియస్‌గా జరుగుతూ ఉండేది" అని తెలిపారు. రాత్రిపూట "సరైనోడు" పాట షూటింగ్‌లో పాల్గొని, మరుసటి రోజు ఉదయం "డిక్టేటర్" టాకీ పోర్షన్ షూట్‌కు వెళ్లడం, తిరిగి వచ్చి రాత్రి "సరైనోడు" సాంగ్ షూట్ చేయడం ఇలాగే చేశామని ఆమె గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో దర్శకుడు బోయపాటి శ్రీను తన అలసటను గమనించి, "చాలా టైర్డ్‌గా ఉన్నారు, వెళ్లి ఒక గంట విశ్రాంతి తీసుకోండి" అని చెప్పడం తనకు ఇప్పటికీ బాగా గుర్తుందని అంజలి పేర్కొన్నారు.అల్లు అర్జున్ అద్భుతమైన డ్యాన్సర్ అని, ఆయన డాన్స్ స్పీడ్ గురించి అందరికీ తెలుసు. అంజలి కూడా ఈ విషయంపై స్పందించారు. "నార్మల్‌గా డాన్స్ చేయడం వేరు. కానీ వాళ్ళు నాకు ఫస్ట్ ఆ సాంగ్ కాన్సెప్ట్ చెప్పినప్పుడే బన్నీ ఒక మూమెంట్ చేస్తారు, దానికి ఆపోజిట్‌గా మీరు ఇంకొక మూమెంట్ చేస్తారు. ఆయనకి పోటీగా మీరు, మీకు పోటీగా ఆయన చేస్తారు అని చెప్పారు. అది నాకు కొత్తగా అనిపించింది" అని ఆమె వివరించారు. అల్లు అర్జున్ అంత బాగా డాన్స్ చేస్తారు కదా, నేను ఆయనకు పోటీగా చేయగలనా అనే ఆలోచన మొదట తన మనసులో వచ్చిందని అంజలి చెప్పారు. అయితే, ప్రాక్టీస్, రిహార్సల్స్ తర్వాత "ఓకే, చేయగలను" అనే నమ్మకం కలిగిందని తెలిపారు.అల్లు అర్జున్‌తో కలిసి పనిచేసిన అనుభవం గురించి అంజలి మాట్లాడారు. "బన్నీ చాలా స్వీట్, వెరీ వెరీ స్వీట్. ఆయనతో కలిసి పనిచేయడం చాలా సౌకర్యంగా ఉంటుంది. ఆయన సహనటులను గౌరవిస్తారు. షాట్ పర్ఫెక్ట్‌గా రావాలని మాత్రమే ఆయన కోరుకుంటారు. టేక్ యువర్ టైమ్, కంగారు పడకండి, కరెక్ట్‌గా రావాలి అని అంటారు. ఆయనలో నాకు నచ్చిన ఒక మంచి విషయం అది" అని అంజలి ప్రశంసించారు. "సరైనోడు" ఐటెం సాంగ్ విజయం, ఆ పాట కోసం తాను పడ్డ కష్టం, అల్లు అర్జున్‌తో కలిసి పనిచేసిన ఆనందం అన్నీ తన సినీ ప్రస్థానంలో ఒక మధురానుభూతిగా మిగిలిపోయాయని అంజలి అన్నారు.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com